# మూడో ప్రపంచ యుద్ధం దిశగా వెళ్తున్నాం

## భారత్‌లో టెలిగ్రామ్‌పై నిషేధం?

మొదటి పేజి తరువాయి

ఇజ్రాయెల్ బలగాల మధ్య భీకరపోరు మొదలైన కొన్ని గంటల్లోనే ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. పశ్చిమాసియా సంక్షోభాన్ని ఎదుర్కొనటంలో అమెరికా విధానంపై ట్రంప్ అనుమానాలు వ్యక్తం చేశారు. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ కాలిఫోర్నియా బీచ్‌లో హాయిగా నిద్రపోతున్నాడని మండిపడ్డారు. 'స్లీపీ జో' అంటూ 'ఎక్స్'లో సందేశాన్ని పోస్ట్ చేశారు. అమెరికా నేతలు నిద్రమత్తులో ఉన్నారని, అందువల్లే మూడో ప్రపంచ యుద్ధం ముంచుకొస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

భారత్‌లో టెలిగ్రామ్‌పై నిషేధం?

ప్రముఖ మెసేజింగ్ యాప్‌లలో ఒకటైన టెలిగ్రామ్ భారత్‌లో నిషేధానికి గురయ్యే అవకాశాలు ఉన్నాయి. మోసాలు, జూదం వంటి అక్రమ కార్యకలాపాలకు ఈ యాప్‌ను వినియోగిస్తున్నారని పెద్ద ఎత్తున ఆరోపణలు ఉన్నాయి. ఈ ఆరోపణలపై ప్రస్తుతం హోంశాఖ, ఐటీ శాఖ సహకారంతో ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్(ఐ4సీ) విచారణ జరుపుతున్నది. టెలిగ్రామ్‌లో అక్రమ కార్యకలాపాలతో పాటు ఇది భారతదేశ ఐటీ నిబంధనలను పాటిస్తున్నదా అనేది విచారణలో తేలనుంది. ఒకవేళ నిబంధనలకు విరుద్ధంగా టెలిగ్రామ్ పని చేస్తుందని విచారణలో వెల్లడైతే ఈ యాప్‌ను నిషేధించే అవకాశం ఉంది. కాగా, మానవ అక్రమ రవాణా, మోసాలు, సైబర్ బెదిరింపులు వంటి వాటిలో ప్రమేయం ఉందనే ఆరోపణలతో మూడు రోజుల క్రితం టెలిగ్రామ్ వ్యవస్థాపకుడు, సీఈఓ పవెల్ దురోవ్‌ను ఫ్రెంచ్ అధికారులు అరెస్టు చేసిన సంగతి తెలిసిందే.

# బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలిగా మరోసారి మాయావతి.. ఏకగ్రీవంగా ఎన్నిక

ఢిల్లీ: బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు  గా మరోసారి మాయావతి ఎన్నికయ్యారు. బీఎస్పీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ, జాతీయ స్థాయి ఆఫీస్ బేరర్‌లు, రాష్ట్ర పార్టీ నేతలు అందరూ కలిసి ప్రత్యేక సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్టు పార్టీ వెల్లడించింది. ప్రత్యక్ష రాజకీయాల నుంచి మాయావతి వైదొలుగుతున్నట్లు జరుగుతున్న ప్రచారాన్ని ఆమె కొట్టిపారేసిన మరుసటి రోజే అమెను మళ్లీ అధ్యక్షురాలిగా ఎన్నుకోవడం గమనార్హం. కాగా మాయావతి క్రియాశీల రాజకీయాల నుంచి తప్పుకుంటున్నారంటూ ఈ మధ్యకాలంలో జరుగుతున్న ప్రచారాన్ని ఆమె కొట్టిపారేశారు. 'కులవాద మీడియా' ఇలాంటి తప్పుడు వార్తలను ప్రచారం చేస్తోందని ఆరోపించారు. డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్, గౌరవనీయులైన కాన్షీరామ్ జీ లాంటి బహుజనుల ఆశయాలను నిర్వీర్యం చేసే ప్రత్యర్థుల కుట్రలను తిప్పికొట్టడం కోసం తన చివరి శ్వాస వరకు బీఎస్పీ ఆత్మగౌరవం, ఆత్మగౌరవ ఉద్యమానికి అంకితం కావాలన్నదే తన నిర్ణయమని చెప్పారు. క్రియాశీల రాజకీయాల నుంచి తప్పుకునే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. తాను లేనప్పుడు లేదా అనారోగ్యంతో ఉన్నప్పుడు ఆకాశ్ ఆనంద్‌ను బీఎస్పీ వారసుడిగా పార్టీ ప్రతిపాదించిందని మాయావతి చెప్పారు. అప్పటి నుంచి ఇలాంటి తప్పుడు వార్తలను కుల మీడియా ప్రచారం చేస్తోందని విమర్శించారు. ఇలాంటి ప్రచారాలపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆమె సూచించారు. గతంలో తనను రాష్ట్రపతిని చేస్తారన్న పుకార్లు కూడా వ్యాపించాయని మాయావతి గుర్తుచేశారు. రాష్ట్రపతి కావడమంటే క్రియాశీల రాజకీయాల నుంచి తప్పుకోవడమేనని, కాన్షీరామ్ శిష్యురాలిగా తాను ఆ పదవిని ఎలా స్వీకరిస్తాను..? అని ప్రశ్నించారు.

# మీ పెళ్లి ఎప్పుడు..? అంటూ విద్యార్థినుల ప్రశ్న.. రాహుల్ సమాధానం ఇదే

మొదటి పేజి తరువాయి

వివాహం చేసుకుంటానని రాహుల్ పలు సందర్భాల్లో తెలిపారు. అయితే , తాజాగా మరోసారి రాహుల్ ముందు పెళ్లి ప్రస్తావన  వచ్చింది. వివాహం ఎప్పుడు చేసుకుంటారు అంటూ కశ్మీరీ యువతులు కాంగ్రెస్ నేతను ప్రశ్నించారు. ఇటీవలే జమ్మూ కశ్మీర్‌లో రాహుల్ గాంధీ పర్యటించిన విషయం తెలిసిందే. ఈ పర్యటన నేపథ్యంలో రాహుల్ శ్రీనగర్ కు చెందిన పలువురు విద్యార్థినులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా పెళ్లి చేసుకోవడంపై కుటుంబ సభ్యుల నుంచి ఒత్తిడి వస్తోందా..? అంటూ రాహుల్ వారిని ప్రశ్నించారు. అదే సమయంలో మీ పెళ్లి ఎప్పుడు అంటూ రాహుల్‌నే ఎదురు ప్రశ్న వేశారు. దీనికి ఆయన '20 - 30 ఏళ్ల నుంచి ఈ ఒత్తిడిని అధిగమిస్తూ వస్తున్నా' అంటూ నవ్వుతూ బదులిచ్చారు. ఆ వెంటనే 'ఏవైనా ప్లాన్లు ఉన్నాయా?' అని వారు ప్రశ్నించగా.. 'ప్రస్తుతానికి ఎలాంటి ప్లాన్లూ లేవు.. అలా అని తోసిపుచ్చలేము..' అని అన్నారు. దీంతో 'వివాహానికి మమ్మల్ని తప్పకుండా పిలవండి' అంటూ అక్కడున్న విద్యార్థినులు రాహుల్‌ను కోరగా.. 'తప్పకుండా పిలుస్తా' అంటూ కాంగ్రెస్ నేత హామీ ఇచ్చారు. విద్యార్థినులతో సంభాషణకు సంబంధించిన వీడియోను రాహుల్ ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. ప్రస్తుతం ఆ వీడియో వైరల్ అవుతోంది.

# రాజ్యసభ సభ్యుడిగా అభిషేక్ మను సింఘ్వీ ఏకగ్రీవం

మొదటి పేజి తరువాయి



దీంతో రాజ్యసభ సభ్యుడిగా సింఘ్వీ ఎన్నిక ఏకగ్రీవమైంది. ఆయన తరఫున కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు నిరంజన్ ఎన్నికల అధికారి నుంచి ధ్రువీకరణపత్రం తీసుకోనున్నారు. అభిషేక్ సింఘ్వీ సుదీర్ఘకాలంగా పార్టీకి సేవలందిస్తున్నారు. 2001 నుంచి కాంగ్రెస్ జాతీయ అధికార ప్రతినిధిగా పనిచేస్తున్నారు. రెండు దఫాలు (2006, 2018)గా రాజ్యసభ సభ్యుడిగా కొనసాగారు. ఈ ఏడాది మార్చిలో జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో హిమాచల్‌ప్రదేశ్ నుంచి పోటీచేసి భాజపా చేతిలో ఓడిపోయారు. తెలంగాణ నుంచి రాజ్యసభ సభ్యత్వం కోసం స్థానిక నాయకులు కొందరు ప్రయత్నించినా జాతీయ రాజకీయాల్లో సింఘ్వీ సేవలు కాంగ్రెస్కు కీలకమైనందున ఆయనకే అధిష్ఠానం అవకాశం కల్పించింది.

# 2047 నాటికి ఏపీ 2 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా మారడమే లక్ష్యం



అమరావతి: రాష్ట్ర దీర్ఘకాలిక దృష్టిలో భాగంగా 2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను 2 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలని ముఖ్యమంత్రి ఎన్ చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా లక్ష్యంగా పెట్టుకున్నారు. మంగళవారం సచివాలయంలో నీతి ఆయోగ్ ప్రతినిధులతో జరిగిన సమావేశంలో, ఈ లక్ష్యాన్ని సాధించడానికి వ్యూహాత్మక ఫ్రేమ్‌వర్క్‌ను వివరించే "వికాసిత్ ఏపీ-2047" పత్రం రూపకల్పనపై ముఖ్యమంత్రి చర్చించారు. రాబోయే కొన్ని దశాబ్దాల్లో రాష్ట్ర అభివృద్ధికి రోడ్‌మ్యాప్‌గా ఉపయోగపడే "ఏపీ విజన్ డాక్యుమెంట్" రూపకల్పనకు జరుగుతున్న ప్రయత్నాలను ఈ సమావేశంలో సీఎం నాయుడు వివరించారు. భారతదేశంలోని తూర్పు తీరానికి ఆంధ్రప్రదేశ్ అధిక-విలువైన అగ్రి-ప్రాసెసింగ్ హబ్‌గా, కీలకమైన లాజిస్టిక్స్ హబ్‌గా నిలుస్తోందని ఉద్ఘాటించారు. జిల్లాల వారీగా విజన్ డాక్యుమెంట్లు కూడా తయారవుతున్నాయని, ఐదేళ్లపాటు స్థానికంగా అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో సీఎం కేసీఆర్ ఉద్ఘాటించారు. వ్యూహాత్మక ఫోకస్ ప్రాంతాలు రాష్ట్ర ఆర్థిక లక్ష్యాలను సాధించడంలో ప్రధానమైన అనేక వ్యూహాత్మక ప్రాంతాలను ముఖ్యమంత్రి హైలైట్ చేశారు. ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమలకు ఆంధ్రప్రదేశ్‌ను కేంద్రంగా మార్చడం జోడించడానికి దాని వ్యవసాయ బలాన్ని పెంచడం వంటి ప్రణాళికలు ఉన్నాయి. స్థూల-సూక్ష్మ విధానంతో ప్రణాళికా ప్రక్రియ చేపట్టడం జరిగిందని, ప్రతిస్థాయి అభివృద్ధిని నిశితంగా రూపొందించడం జరుగుతుందని సీఎం చంద్ర బాబు నాయుడు పేర్కొన్నారు. అగ్రి-ప్రాసెసింగ్‌తో పాటు, తూర్పు తీరం వెంబడి దాని వ్యూహాత్మక స్థానాన్ని పెట్టుబడిగా చేసుకుని, రాష్ట్రం తన లాజిస్టిక్స్ మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఆంధ్రప్రదేశ్‌ను పరిశ్రమలు, పునరుత్పాదక ఇంధన ఉత్పత్తికి కేంద్రంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు సీఎం  వెల్లడించారు. పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా విద్యా కార్యక్రమాలతో యువతలో నైపుణ్యాభివృద్ధిపై దృష్టి సారించడం ఇందులో ఉంది. పర్యాటకం, ఆరోగ్య సంరక్షణ రాష్ట్రవ్యాప్తంగా వివిధ నగరాలను అభివృద్ధి కేంద్రాలుగా అభివృద్ధి చేయడంతో ఆంధ్రప్రదేశ్‌ను అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా నిలబెట్టే ప్రణాళికలను కూడా ముఖ్యమంత్రి వివరించారు.

# పులిస్వారీ మొదలు పెట్టిన రేవంత్ రెడ్డి

మొదటి పేజి తరువాయి



బుల్డోజర్ల తరహాలో వ్యవహరిస్తున్న హైడ్రా వ్యవహారం ఇప్పుడు సంచలనంగా మారింది. అక్రమార్కుల అక్రమాల విషయంలో వేలు పెట్టటాన్ని ఎవరూ తప్పు పట్టరు. ఎందుకుంటే.. ఎవరో ఒకరు ఎక్కడో ఒక దగ్గర కల్పించుకోవాల్సిందే. కానీ.. దానికి అవసరమైన ఆయుధాల్ని సిద్ధం చేసుకొనే రేవంత్ హైడ్రాను రంగంలోకి దించారా? అన్నది అసలు ప్రశ్న. చెరువుల్ని కాపాడటమే తమ ధ్యేయంగా.. చెరువు ఆయుకట్టలను సంరక్షించటమే లక్ష్యంగా హైడ్రా అనే వ్యవస్థను తెర మీదకు తీసుకొచ్చారు. అంతవరకు బాగానే ఉన్నా.. అక్రమ కట్టడాల్ని నిర్ధిరించటం.. ఆ వెంటనే కొట్టేయటం లాంటి అంశాల్లో న్యాయపరమైన చర్యల్ని సైతం హైడ్రానే తీసుకోవటం.. వెనుకా ముందు చూసుకోకుండా విరుచుకుపడటం ఇప్పటివరకు చూస్తున్నాం. ఇక్కడే పెద్ద తలనొప్పి ఉంది. చెరువుల ఎఫ్ టీఎల్.. బఫర్ జోన్ లకు సంబంధించిన సమాచారాన్ని ఆధారంగా చేసుకొని అనుమతి లేని నిర్మాణాలను కూల్చేస్తున్న హైడ్రా.. కొన్ని వ్యవస్థలు (అది హెచ్ ఎండీఏ కావొచ్చు జీహెచ్ఎంసీ కావొచ్చు) అనుమతులు ఇచ్చిన తర్వాత నిర్మించిన వాటిపైనా విరుచుకుపడటం ప్రశ్నగా మారింది. ఒకరు చేసిన తప్పునకు వేరే వారు ఎందుకు బలి కావాలి? అన్నది ఇక్కడ ప్రాథమిక ప్రశ్న. ఒక వ్యవస్థకు చెందిన ఒక విభాగం ఇచ్చిన అధికారిక అనుమతుల్ని అసరాగా చేసుకొని నిర్మాణం చేసినప్పుడు.. ఇప్పుడు అదే వ్యవస్థకు చెందిన మరో విభాగం వచ్చి మీరు చేసింది తప్పు అంటూ.. కూల్చేసేందుకు అవసరమైన తీర్పును ఇన్ స్టెంట్ గా ఇచ్చేయటంపై అభ్యంతరం వ్యక్తమవుతోంది. సంపన్నులైనా.. సామాన్యులైనా ఒకే తీరును ప్రదర్శిస్తామని చెబుతున్న హైడ్రాను నడిపిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచిత్రమైన పరిస్థితుల్లో ఉన్నట్లుగా చెబుతున్నారు. ఆయన తీసుకొచ్చిన హైడ్రాను కురుక్షేత్ర యుద్ధంగా పేర్కొంటూ.. అందులో పోరాటం చేస్తున్న రేవంత్ ను కొందరు అర్జునుడిగా పోలుస్తుంటే.. మరికొందరు అభిమన్యుడిగా వ్యవహరిస్తున్నారు. కురుక్షేత్రంలో పద్మ వ్యూహాన్ని ఛేధించే శక్తి ఉన్న ఈ ఇద్దరిలో.. అభిమన్యుడికి వెళ్లటం వరకు తెలుసు. తిరిగి రావటం తెలీదు. అదే సమయంలో అర్జునుడికి రెండు తెలిసినా.. వెళ్లి వచ్చే వరకు వెళ్లరు.  ఇక్కడ రేవంత్ వెళ్లటం వరకైతే వెళ్లిపోయారు. ఆ తర్వాతేమిటి? అన్నదిప్పుడు ప్రశ్నగా మారింది. ఇదే అంశాన్ని సీపీఎం నారాయణ తనదైన శైలిలో చెబుతూ.. హైడ్రా పేరుతో రేవంత్ రెడ్డి పులిస్వారీ మొదలు చేశారని.. దాన్ని కొనసాగిస్తారో.. లేదన్నది ఆయనపైనే ఉంటుందని చెబుతున్నారు. స్వారీ ఆపకుంటే పులికి ఆహారం కావాల్సి ఉంటుందని.. కొనసాగింపు అంత తేలికైనది కాదన్న వాదనను వినిపిస్తున్నారు. సమాజంలో అత్యంత బలవంతులతో యుద్ధానికి దిగే విషయంలో వెనుకా ముందు ఆడకుండా నిర్ణయం తీసుకోవటం వరకు సరే. కానీ.. అలా తీసుకునే ముందు న్యాయపరమైన చిక్కులు ఎదురు కాకుండా అవసరమైన ప్లానింగ్ ఎంతమేర ఉందన్న దానిపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. అదే రేవంత్ పై కొత్త సందేహాలు వ్యక్తం చేసేలా మారాయి. ఆ భావనే ఆయన్ను కొందరు అభిమన్యుడిలా పోలుస్తున్నారు. మరికొందరు మాత్రం ఆయన్ను అర్జునుడిగా పోలుస్తూ..వీరతాళ్లు వేస్తున్నాయి. ఇప్పుడేం జరుగుతుందన్నది కాలమే డిసైడ్ చేస్తుందని చెప్పక తప్పదు.

# బాబుకు.. ప్రజలకు టెన్షనే.. !

మొదటి పేజి తరువాయి



ఇది రెండు రకాలుగా చర్చకు వస్తున్న విషయం గమనార్హం. దీనిలో చంద్రబాబు హామీల ఉట్టి వేరు.. ప్రజల హామీల ఉట్టి వేరు. ఆశ్చర్యంగా ఉన్నప్పటికీ నిజం. ప్రజలు చంద్రబాబు ఇచ్చిన ఎన్నికల హామీల కోసం ఎదురు చూస్తున్నారు. ఇదే సమయంలో చంద్రబాబు .. కేంద్రంలోని మోడీ సర్కారు తనకు ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు వేచి ఉన్నారు. ఇద్దరిదీ ఒక్కటే వేదన.. హామీల ఉట్టి కొట్టడమే. కాకపోతే.. ఎవరి ప్రాధాన్యాలు వారి వి. అమరావతి కోసం బడ్జెట్లో ప్రకటించిన రూ.15 వేల కోట్ల హామీ ఎప్పుడు నెరవేరుతుందా? అని చంద్ర బాబు ఎదురు చూస్తున్నారు. పోలవరం ప్రాజెక్టు పనులకు డబ్బులు ఎప్పుడు ఇస్తారా? అని మరో ఎదురు చూపు. వెనుక బడిన జిల్లాలకు నిధులు కూడా ఈ హామీల ఉట్టిలోనే ఉన్నాయి. ఇక, ప్రజల విషయానికి వస్తే..ముఖ్యంగా ఆర్టీసీ ఉచిత ప్రయాణం.. గ్యాస్ బండలు, ఆడబిడ్డ నిధి.. వంటివి హామీల ఉట్టి ఎప్పుడు అందుతుందా? ఎప్పుడు ఎంజాయ్ చేద్దామా? అని ప్రజలు ఎదురు చూస్తున్నారు.అలస్యం తొందరకుండా..వేచి చూస్తే అమృతం లాంటి ఫలాలు వస్తాయని ఎదురుచూడాలని తమ్ముళ్లు చెప్పకనే చెప్పుతున్నారు..వారికంటే మరింత ఎక్కువుగా కూటమి ప్రభుత్వం కూడా రాష్ట్రాన్ని శ్రీకృష్ణుడిలా వ్యూహంతోభవిష్యత్‌ని రాష్ట్ర చరిత్రకు ప్రణాళికలు వేస్తుంది...

# రేవంత్ రెడ్డి చేస్తే హీరో.. జగన్ చేస్తే విలన్..!

మొదటి పేజి తరువాయి

ఒక తప్పుని కవర్ చేయగలదు.. కానీ ఒప్పుని తప్పుగా చూపించగలదు. ప్రస్తుతం ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రస్తుతం జరుగుతున్నటువంటి పరిణామాలు సోషల్ మీడియా చేస్తున్న పని కూడా ఇదే..%చీ% కన్వెన్షన్ ను కూల్చడాన్ని కచ్చితంగా సమర్థిస్తారు ఎందుకంటే.. చెరువులోపల కబ్జా చేసిన తర్వాత వాటిని కాదనేటువంటిది ఏంటి.. అలాంటిది ఇప్పుడు దుర్గం చెరువు దగ్గర పగలగొడతారా. దుర్గం చెరువు ఎక్కడుంది వాటి చుట్టూ ఏమున్నాయి.. మొత్తం సాఫ్ట్వేర్ కంపెనీలే.. వీటిని కూల్చగలుగుతారా అనే ప్రశ్న మొదలయ్యింది.ఇలా చేయడం ఒక హీరో ఇజమే.. అదే ఇక్కడ ఆంధ్రాలో కబ్జాలకు సంబంధించి చర్యలు తీసుకుంటే.. కృష్ణానది పరివాహక ప్రాంతం లోపల..చంద్రబాబు నాయుడు ఇల్లు వరద కట్ట లోపల ఉన్నది. అంటే నది లోపలే ఉన్నది. మరొక నేత ఆది లింగమనేనిదే కావచ్చు  ఇంకొకరిది కూడా కావచ్చు.. అది పట్టుకోగానే రాజకీయ కక్ష సాధింపులు అన్నట్లుగా దారుణం దుర్మార్గం అన్నట్లుగా మీడియా సృష్టిస్తూ ఉంటుంది. ఇదే రోజున ఈ రోజున ఎన్  కన్వెన్షన్ ను సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నటువంటి వారు ఆరోజున అది చేస్తే కక్ష సాధింపు అయింది. అదే సందర్భంలో అయ్యన్నపాత్రుడి ఇంటి మొత్తాన్ని కూల్చలేదు.. రెండు అడుగులకు సంబంధించిన వాటిని కూల్చారు. వాటిని కక్ష సాధింపు చర్యలు కూడా అన్నారు. ఎందుకంటే అది ప్రత్యర్థుల పార్టీది కాబట్టి.ఇది కూడా ప్రత్యర్థి అయినా నాగార్జునదే కాబట్టి నాగార్జునను ఏనాడో రేవంత్ రెడ్డి చెప్పారు.. అక్కడ హీరో ఇజం అయింది ఇక్కడ విలనిజం అయింది. అయితే ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి తెలుసుకోవాల్సింది ఏమిటంటే.. న్యూట్రల్ అనేటువంటి ముసుగులో నడిచేస్తున్నటువంటి పత్రికలను తను ప్రోత్సహించి పెట్టుకోవడం లేకపోతే ప్రోత్సహించడమా.. మరి ఒక నాలుగైదు చానల్ తో టైప్ అవ్వడమా.. కొత్తగా రెండు మూడు చానల్ ని ప్రోత్సహించడం వంటివి చేయాల్సి ఉంటుంది. అధికారంలో ఉన్నప్పుడు సపోర్ట్ చేస్తే ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తోడు నిలుస్తారని టిడిపి పార్టీ చేసి చూపించింది.. మీడియా లేకపోతే నువ్వు ఎంత చేసినా కూడా నువ్వు ఎన్ని లక్షల కోట్లు ఖర్చుపెట్టినా కూడా చివరికి విలన్ వే అవుతావు అనేది సజీవ సాక్ష్యంగా మిగిలింది. ఏమి ఇవ్వకపోయినా హీరోలవుతారు అనేది ప్రత్యర్థుల సాక్షి మారుతోంది.

# పీఎంఎల్‌ఏ 45(1) సెక్షన్ ప్రకారం బెయిల్‌కు అర్హురాలు సుప్రీంకోర్టు ధర్మాసనం

న్యూఢిల్లీ: ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో.. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరీ చేసింది. మనీల్యాండరింగ్ చట్టం(పీఎంఎల్ఏ)లోని సెక్షన్ 45 ప్రకారం .. బెయిల్‌కు కవిత అర్హురాలు అని ధర్మాసనం తెలిపింది. జస్టిస్ బీఆర్ గవాయి, కేవీ విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం తీర్పును ఇచ్చింది. లిక్కర్ కేసులో దర్యాప్తు ముగిసిందని, కానీ విచారణ ముగిసేందుకు చాలా సమయం పడుతుందని ధర్మాసనం పేర్కొన్నది. దర్యాప్తు పూర్తి అయ్యిందని, ఛార్జ్‌షీట్ కూడా దాఖలు చేశారని, అప్పీల్ చేసుకున్న వ్యక్తిని కస్టడీలో ఉంచాల్సిన అవసరం లేదని, ఎమ్మెల్సీ కవిత అయిదు నెలలుగా జైలులో ఉన్నారని, కానీ ఈ కేసు విచారణ సమీప భవిష్యత్తులో పూర్తి అయ్యేటట్లు కనిపించడంలేదని, అనేక కేసుల్లో తీర్పు ఇచ్చిన తరహాలో.. విచారణ సమయంలో కస్టడీలో ఉంచడం శిక్షగా మారకూడదని సుప్రీంకోర్టు వెల్లడించింది. పీఎంఎల్ఏ లోని సెక్షన్ 45 ప్రకారం ఓ మహిళగా ప్రత్యేక లబ్ధి పొందేందుకు ఎమ్మెల్సీ కవిత అర్హురాలు అని కోర్టు తెలిపింది. 45(1) ప్రొవిజన్ మహిళలకు ప్రత్యేక అవకాశాన్ని ఇస్తుందని కోర్టు స్పష్టం చేసింది.




కవిత బెయిల్ పిటీషన్ కేసులో.. ఢిల్లీ హైకోర్టు చేసిన వ్యాఖ్యలను సుప్రీంకోర్టు తప్పుపట్టింది. పీఎంఎల్ఏ కింద చదువుకున్న, ఆధునిక మహిళకు బెయిల్ ఇవ్వడం కుదరని ఢిల్లీ హైకోర్టు చేసిన వ్యాఖ్యలను సుప్రీం తీవ్రంగా ఖండించింది. ఢిల్లీ హైకోర్టు ఆదేశాలను చట్టంగా అనుమతించలేమని, చదువుకున్న మహిళలకు బెయిల్ ఇవ్వకుండా అడ్డుకోవడం సరికాదు అని, ఎంపీ అయినా, సాధారణ వ్యక్తి అయినా.. న్యాయం ఒకే విధంగా ఉండాలని సుప్రీంకోర్టు చెప్పింది. పీఎంఎల్ఏ చట్టం విషయంలో హైకోర్టు జడ్జి తప్పుగా వ్యాఖ్యలు చేసినట్లు సుప్రీం ధర్మాసనం పేర్కొన్నది. ఎమ్మెల్సీ కవితను బెయిల్‌పై రిలీజ్ చేయాలని అత్యున్నత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది.

# కవితకు బెయిల్...

మొదటి పేజి తరువాయి



పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, సీనియర్ నేత హరీశ్ రావులతో కేసీఆర్ ఫోన్‌లో మాట్లాడారు. కూతురు బాగోగులు తెలుసుకున్నారు. ఆమె రాక కోసం ఎర్రవెల్లి ఫామ్ హౌస్ సిద్ధమవుతోంది. కవిత అరెస్టైన మొదట్లో కేసీఆర్ ఈ అంశంపై స్పందించలేదు. అమె అరెస్టైనప్పటి నుంచి ఇప్పటి వరకు ఆయన తన కూతురును కలవలేదు. అయితే లోక్ సభ ఎన్నికలకు ముందు కవిత అరెస్ట్‌పై ఆయన స్పందించారు. కూతురు అరెస్టైతే ఓ తండ్రిగా బాధ ఉండదా? అని వాపోయారు. తమ పార్టీ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసి దొరికిపోయిన బీజేపీ తన కూతురును ఢిల్లీ మద్యం పాలసీ కేసులో ఇరికించిందని ఆయన ఆరోపించారు. కవిత కడిగిన ముత్యంలా బయటకు వస్తుందన్నారు.

## కవితకు బెయిల్ రావడంపై బండి సంజయ్ ట్వీట్... తీవ్రంగా స్పందించిన కేటీఆర్

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయడంపై కేంద్ర సహాయ మంత్రి, బీజేపీ నేత బండి సంజయ్ చేసిన ట్వీట్‌పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బండి సంజయ్ ట్వీట్‌ను తప్పుబట్టారు. కవితకు బెయిల్ లభించినందుకు కాంగ్రెస్ పార్టీకి, ఆ పార్టీ న్యాయవాదులకు అభినందనలు అంటూ బండి సంజయ్ ట్వీట్ చేశారు. ఈ వ్యాఖ్యలపై కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. బండి సంజయ్ కేంద్ర హోంశాఖ వ్యవహారాల ఇంఛార్జ్‌గా ఉన్నారని, మరోవైపు సుప్రీంకోర్టు తీర్పుపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారని ఎక్స్ వేదికగా కేటీఆర్ పేర్కొన్నారు. మీ స్థాయికి ఇది తగిన వైఖరి కాదని బండి సంజయ్‌ని ఉద్దేశించి పేర్కొన్నారు. గౌరవనీయులైన భారత ప్రధాన న్యాయమూర్తి, గౌరవ సుప్రీంకోర్టు ఈ వ్యాఖ్యలను (బండి సంజయ్ వ్యాఖ్యలను) కోర్టు ధిక్కార చర్యగా భావించి అందుకు అనుగుణంగా చర్యలను ప్రారంభించాలని కోరుతున్నానని పేర్కొన్నారు. అంతకుముందు, కేటీఆర్ మరో ట్వీట్ చేశారు. కవితకు బెయిల్ రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టుకు ధన్యవాదాలు తెలిపారు. "థ్యాంక్యూ, సుప్రీంకోర్ట్... ఉపశమనం లభించింది, న్యాయం గెలిచింది" అని ట్వీట్ చేశారు.

# జన్వాడ ఫాంహౌస్‌పై హైడ్రా నజర్



హైదరాబాద్: జన్వాడ ఫాంహౌస్‌ను ఇరిగేషన్ అధికారులు పరిశీలించారు. చట్టవిరుద్ధంగా ఫాంహౌస్ నిర్మాణం ఉందని ఆరోపణలు ఉన్నాయి. ఫాంహౌస్‌లో కొలతలు వేసిన అధికారులు.. సర్వేను పూర్తి చేశారు. ఇప్పటికే బద్వేల్ ప్రదీప్‌రెడ్డి హైకోర్టును ఆశ్రయించగా, జన్వాడ ఫామ్‌హౌజ్ కూల్చివేత కేసులో హైదరాబాద్ డిజాస్టర్‌మేనేజ్‌మెంట్ అసెట్ ప్రొటెక్షన్ (హైడ్రా)కు తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. జన్వాడ ఫామ్‌హౌజ్ కూల్చివేయకుండా హైడ్రాను ఆదేశించాలంటూ వేసిన పిటిషన్‌ను గత బుధవారం(ఆగస్టు21) హైకోర్టు విచారించింది. ఫామ్‌హౌజ్ కూల్చివేతలో నిబంధనలకు అనుగుణంగా నడుచుకోవాలని హైడ్రాను కోర్టు ఆదేశించింది. జీవో 99 ప్రకారమే కూల్చివేతలు చేపట్టాలని కోరింది. ఫామ్‌హౌజ్ కూల్చివేయకుండా స్టే ఇవ్వాలన్న పిటిషన్ వాదనను హైకోర్టు తోసిపుచ్చింది. కూల్చివేతకు ముందు ఫామ్‌హౌజ్‌కు సంబంధించిన అనుమతి పత్రాలను పూర్తిగా పరిశీలించాలని హైడ్రా కమిషనర్‌కు హైకోర్టు సూచించింది. జన్వాడ ఫామ్‌హౌజ్ వ్యవహారం కోర్టుకి ఎక్కిన వేళ.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా స్పందించారు. ఆ ఫామ్ హౌజ్ తనది కాదని, నిబంధనలకు విరుద్ధంగా అది కట్టి ఉంటే తాను కూల్చివేయిస్తానని అన్నారాయన. "నా పేరుతో ఏ ఫాంహౌజ్ లేదు. నా ఫ్రెండ్ ఫాంహౌజ్ లీజ్‌కు మాత్రమే తీసుకున్నా. ఫాంహౌజ్ ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లో ఉంటే నేనే కూలగొట్టిస్తా" అంటూ ఆయన వ్యాఖ్యానించారు.

# మందు ఖర్చులో మనమే టాప్

మొదటి పేజి తరువాయి



ఖర్చు తగ్గిందని ఈ గణాంకాలు చెబుతున్నాయి. 2016-17లో ఏపీలో సగటు మనిషి ఏడాదికి రూ. 1,324 మద్యం మీద వెచ్చిస్తే, 2022-23 వచ్చేసరి కి అది రూ.1,306కి తగ్గడం గమనార్హం. ఇక, కరోనా సమయంలో అయితే తెలంగాణలో అత్యధి క సగటు ఖర్చు నమోదైంది. 2020-21లో ఏకంగా రూ.1,719 తలసరి ఖర్చు వచ్చిందని అధ్యయన గణాంకాలు చెబుతున్నాయి. ఇక, రెండు తెలుగు రాష్ట్రాలకు తోడుగా రూ. 1,000 కంటే ఎక్కువ ఖర్చు పెడుతున్న రాష్ట్రాల్లో ఛత్తీస్‌గఢ్, ఒడిశా, పంజాబ్ రాష్ట్రాలు చోటు దక్కించుకున్నాయి.

# రాజ్యసభ సభ్యుడు అభిషేక్ మను సింగ్వీని అభినందించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమిరెడ్డి కరంచంద్



మెట్ పల్లి (గౌతమ్ న్యూస్): రాజ్యసభ సభ్యుడిగా కాంగ్రెస్ నుంచి అభిషేక్ మనుసింగ్వి ఏకగ్రీవంగా ఎన్నికవ్వడంతో బుధవారం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమిరెడ్డి కరంచంద్ మను సింగ్వి ని ఢిల్లీలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు.

## రుణమాఫీ కొరకు కుటుంబ సభ్యుల నిర్ధారణ కార్యక్రమం





టేకులపల్లి (గౌతమ్ న్యూస్): రుణమాఫి లో కుటుంబ సభ్యుల నిర్దరణ కార్యక్రమం లో భాగంగా



బొమ్మనపల్లి గ్రామంలో జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ వేల్పుల బాబూరావు పాల్గొని కుటుంబ సభ్యుల వివరాలు స్వయంగా యాప్ లో అప్లోడ్ చేయడం జరిగినది, అనంతరం దోర్నాల కృష్ణ వరి పొలం లో అజోల్లా జీవన ఎరువు ను వెద జెల్లడం జరిగినది. ఈ కార్యక్రమం లో ఇల్లందు ఏ డి ఏ జి . లాల్ చందు ఎంఏవో అన్నపూర్ణ, ఏ ఈ ఓ భాగ్య శ్రీ, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

## కొత్తగూడెంలో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం వేడుకలను ప్రారంభించిన

### జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్.




భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : జాతీయ క్రీడల దినోత్సవం సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లోని ప్రకాశం స్టేడియంలో ప్రభుత్వ ఉద్యోగుల క్రీడలను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ బుధవారం నాడు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రముఖ హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్చంద్ పుట్టినరోజు సందర్భంగా ప్రతి ఏటా జాతీయ క్రీడా ఉత్సవం జరుపుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా యువజన క్రీడల అధికారి పరంధామ రెడ్డి అధ్యక్షత వహించారు. ప్రతి ఒక్కరూ విధిగా క్రీడల్లో పాల్గొనాలని దానివల్ల మానసిక శారీరిక ధృఢత్వం ఏర్పడుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ క్రీడలలో బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్, వాలీబాల్, త్రో బాల్, చెస్ మ్యూజికల్ చైర్, లెమన్ అండ్ స్పూన్ టగ్ ఆఫ్ వార్, 100 మీటర్స్ వాక్, మరియు పరుగు పందెం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, జిల్లా అడిషనల్ కలెక్టర్ ఏం. విద్య చందన, జిల్లా గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సంఘం వెంకట పుల్లయ్య, డిపిఆర్ఓ అజ్గర్ హుస్సేన్, కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ శేషు, కొత్తగూడెం తాసిల్దార్ పుల్లయ్య, జిల్లా క్రీడా సంఘాల కార్యదర్శులు కె. మహిధర్ ఆర్. రాజేంద్రప్రసాద్, గమలాపురం సత్యనారాయణ, గోపి కృష్ణ, కాశీ హుస్సేన్, మట్టపర్తి రమేష్, బరిగెల భూపేష్, ఇమామ్ ,ప్రవీణ్ కుమార్, సతీష్ బాబు, పీడీలు ప్రేమ్ కుమార్, యుగంధర్ డివైఎస్ఓ ఆఫీస్ బేరర్స్ లక్ష్మణరావు, తిరుమలరావు, ప్రభుత్వఉద్యోగులు , సీనియర్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## బోనాల ఉత్సవాలకు 10000 వేల రూపాయలు విరాళం అందచేసిన


### కాంగ్రెస్ సినియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్త



నర్సాపూర్ (గౌతమ్ న్యూస్): మెదక్ జిల్లాశివంపేట మండలం పాంబండ గ్రామంలో జరిగే గరిగెళమ్మ జాతర ఉత్సవాలకు 10000/- రూపాయల విరాళాన్ని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మైసయ్య యాదవ్ మరియు . తాజా మాజీ సర్పంచ్ శివులు కు అందచేసిన శివంపేటమండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాయకులు పులిమామిడి నవీన్ గుప్త అందజేశారు ఈ సందర్భంగా గ్రామస్తులు 10000 రూపాయలు ఆర్థిక సాయం అందించిన నవీన్ గుప్తకు గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారాల గణేష్ , ప్రభులింగం గౌడ్ , ఇసుగారి అరుణ్ , వర్రే మహేష్ తదితరులు పాల్గొన్నారు

## ఆడపడుచు వివాహానికి ఆర్థిక సాయం అందజేసిన

### ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా



నర్సాపూర్ (గౌతమ్ న్యూస్): శివంపేట మండలం పోతుల బొగుడ గ్రామానికి చెందిన కొలిచెల్మ నర్సింలు లక్ష్మి దంపతుల కుమార్తె వివాహానికి,5000 వేల రూపాయలు ఆర్థిక సాయం, మరియు, నిత్యవసర సరుకులు, అందజేసిన, ప్రముఖ సంఘ సేవకులు, తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా,తాజా మాజీ జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా, మాట్లాడుతూ, ప్రతి ఒక్క, ఆడపడుచు వివాహానికి, నాకు తోచిన సహాయ సహకారాలు ఎల్లవేళలాఅందజేస్తానని,అన్నారు,ఈ కార్యక్రమంలో,పత్రాల ప్రశాంత్ గౌడ్,పత్రాల పెంట గౌడ్,నాగరాజుగౌడ్, కుమ్మరి నర్సింలు, చాపల నర్సింలు గౌడ్ వెంకటేష్ అశోక్ నెల్లూరు, తదితరులు పాల్గొన్నారు.

# మారుమూల ప్రాంతాల గ్రామాలకు బీటీ రోడ్డు నిర్మించాలి!!

## విస్తరించిన కల్వకోల్ లో బీటీ రోడ్లు వెయ్యాలి!!

నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మారుమూల ప్రాంతాల గ్రామాలతో సైతం గిరిజన తండాలకు బిటి రోడ్డు నిర్మాణం పనులు చేపడతామని వివిధ పథకాల కింద నిధులను ఖర్చు చేస్తున్నట్లు చెప్పడం తప్ప ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రంలోని వివిధ గ్రామాలలో మారుమూల తండాలలో బిటి రోడ్లు లేక ప్రజలు రాకపోకలు కొనసాగించలేక అష్ట కష్టాలకు గురవుతున్నారు, నాగర్ కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి మండలం కల్వకోల్ గ్రామం రోజురోజుకు అంచలంచలుగా విస్తరిస్తున్న నేపథ్యంలో గ్రామంలో ఎక్కడ చూసిన 40 ఫీట్ల రోడ్లు ఉన్నప్పటికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంబంధిత ప్రత్యేక నిధుల ద్వారా గ్రామంలో



బీటీ రోడ్డు నిర్మాణం పనులు చేపట్టాలని ప్రజల డిమాండ్ చేస్తున్నారు, నియోజకవర్గంలోని అతిపెద్ద గ్రామంలో అవతరించిన కల్వకోలు గ్రామం సువిశాలంగా అన్ని వసతులతో ప్రజలకు వ్యాపార పరంగా చుట్టు గ్రామాల ప్రజలకు కూడా ఈ గ్రామం ఒక వ్యాపార



ప్రాంతంగా వెలిసింది, గత ప్రభుత్వం మండల కేంద్రం చేస్తామని ఎన్నికల ముందు ఓట్ల కోసం హైడ్రామా చేసి ఆ తర్వాత ప్రభుత్వం రాకపోవడంతో మండల కేంద్రం మాట మర్చిపోయారు, కనీసం ఇటీవల నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం కల్వకోల్ గ్రామాన్ని మండల కేంద్రం చేయాలని డిమాండ్ చేసినప్పటికీ కొల్లాపూర్ శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రస్తుత మంత్రి జూపల్లి కృష్ణారావుకు కల్వకోల్ గ్రామంలో మెజార్టీ రాకపోవడం వల్ల మండల కేంద్రంతోపాటు కల్వకోల్ గ్రామంలో వివిధ అభివృద్ధి పనులకు విధులు కేటాయించాలంటే మంత్రి ఆసక్తి చూపడం లేదని ఆ గ్రామ ప్రజల ద్వారా తెలుస్తుంది, గత ఎన్నికలలో ఎప్పుడు చూసినా కాంగ్రెస్ పార్టీకి మెజార్టీ రాకుండా భారతీయ జనతా పార్టీకి అఖండ మెజార్టీ ఆ గ్రామం ప్రజలు కట్టబెట్టడం వల్ల అధికారంలో ఉన్న కాంగ్రెస్ గ్రామ అభివృద్ధి పట్ల వివక్షత చూపిస్తుందని ఆ గ్రామ ప్రజలు అంటున్నారు, ఇప్పటికైనా కల్వకోలు గ్రామం అభివృద్ధి కోసం ప్రధానంగా బీటీ రోడ్ల నిర్మాణం కోసం ప్రధానమంత్రి గ్రామ సడక్ నిధుల ద్వారా బిజెపి నాయకులు బీటీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టే విధంగా కృషి చేయాలని ఆ గ్రామ ప్రజలు కోరుతున్నారు, అంతేగాక పెద్ద కొత్తపల్లి మండలంలో మరియు నియోజకవర్గంలో కూడా ఎక్కడ చూసినా ప్రధానమంత్రి నిధుల ద్వారా నాగర్కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ మల్లు రవి ఎంపీ నిధుల ద్వారా రోడ్ల నిర్మాణం చేపట్టి ప్రయాణికులకు ప్రజలకు రాకపోకలకు ఇబ్బంది లేకుండా కృషి చేయాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం పైన ఎంతైనా ఉందని ప్రజలు అంటున్నారు, దేశానికి స్వతంత్రం సిద్ధించి 78 సంవత్సరాల అయినా ఇప్పటికీ గ్రామాలకు తండాలకు రోడ్ల నిర్మాణం అధ్వానంగా



దర్శనమిస్తుంది అంతేకాక రవాణా వ్యవస్థ కూడా లేకపోవడం ఆర్టిసి బస్సులు అనేక గ్రామాలకు వెళ్లలేకపోతున్నాయి, ఈ విషయం పట్ల అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రత్యేక శ్రద్ధ చూపి అభివృద్ధిలో నియోజకవర్గం పరుగులు పెట్టించాలని ప్రజలు కోరుతున్నారు,

# రూ.2 లక్షల రుణమాఫీ తక్షణం అమలు చేయాలి

## రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల విశ్వనాధం. ఏఐకెఎస్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా.




భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి (గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : రైతులు తీసుకున్న బ్యాంకు రుణాలు మాఫీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం షరతులు విధించడం సరైంది కాదని, తెప్పతగలేసిన చందంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఏఐకెఎస్ అనుబంధ తెలంగాణ రాష్ట్ర రైతుసంఘం భద్రాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల విశ్వనాధం, జిల్లా అధ్యక్షులు చంద్ర నరేంద్ర కుమార్ అన్నారు. ఏఐకెఎస్ రాష్ట్ర సమితి పిలుపుమేరకు బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించిన అనంతరం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎన్నికల హామీ మేరకు రూ.2 లక్షల రుణాలు మాఫీ చేయాల్సిన ప్రభుత్వం కేవలం 50 శాతం మంది రైతులకు మాత్రమే మాఫీ చేసి చేతులు దులుపుకుంది విమర్శించారు. రూ.31 వేల కోట్లు మాఫీ చేయాల్సివుండగా మూడు విడతల్లో కేవలం రూ.18 వేళా కోట్లు మాత్రమే మాఫీ చేసి వేలాది మంది రైతులను మోసం చేసిందని ఆరోపించారు. రేషన్ కార్డు, పట్టాదారు పాసు పుస్తకం, పిఎంకెఎస్ నిబంధనలు రైతాంగానికి గుదిబండగా మారాయని, రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మంది రైతులు రుణ మాఫీకి దూరం అవుతున్నారని అన్నారు. ప్రతుత్వం తీరుతో రైతులు ఆందోళకు గురి అవుతున్నారని, ఈ ఏడాది సాగుకు స్వస్తి చెప్పాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని అన్నారు. రేషన్ కార్డుతో సంబంధం లేకుండా మాఫీ చేస్తామని మంత్రుల హామీ అమలుకు నోచుకోవడం లేదని, రూ. 2 లక్షల ఋణం మాఫీ అవుతుందని ఎదురు చూస్తున్న రైతులు ఆ మొత్తాన్ని చెల్లించాలని నిబంధన విధించడం ఎన్నికల హామీని విస్మరించడమేనన్నారు. రుణమాఫీ సమస్యపై ప్రభుత్వం స్పందించకుంటే పెద్ద ఎత్తున ఆందోళను చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు సలిగంటి శ్రీనివాస్, చంద్రగిరి శ్రీనివాస్, రేసు ఎల్లయ్య, వీసంసెట్టి పూర్ణ, అదుసుమిల్లి సాయిబాబు, చిరుమామిళ్ళ వెంకటేశ్వరావు, యాస.రోశయ్య, గగులోత్ రాంచందర్, నరాటి రమేష్, పరమ ఇమ్మనియెల్, భానోత్ నెహ్రూ, కోటి నాగేశ్వరావు, గోవిందు, శనిగారపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ సిపిఐ రాష్ట్ర కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసిన

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు.




భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): హైదరాబాదులోని హిమాయత్ నగర్, సిపిఐ రాష్ట్ర కార్యాలయం లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ హైడ్రా విషయంలో ప్రభుత్వం వెనకడుగు వేయకూడదు ముందుగా పేదవారికి, మధ్య తరగతి ప్రజలకు పైసా పైసా కూడా పెట్టుకుని స్థలాలు అపార్ట్మెంట్లు కొనుక్కున్న వారికి ప్రత్యామ్నాయ మార్గం చూపిన తర్వాతే వారి ఇల్లును కూల్చాలి, బాడా బాబులను చూసి భయపడకుండా అడుగు ముందుకు వేయాలి. నాగార్జున విషయంలో 2014లోనే ఈ యొక్క అంశంపై కోర్ట్ ఆర్డర్స్ ఉన్నప్పటికీ పదేళ్లుగా ఎన్ కన్వెన్షన్ పై వస్తున్న ఆదాయం వారు అనుభవిస్తున్నారు కాబట్టి ఎన్ కన్వెన్షన్ ఒక్కటే కాకుండా ఎవరైతే బఫర్ జోన్ లో కట్టడాలు చేపట్టిన బడాబాబులందరూ కచ్చితంగా చెరువు పునర్నిర్మాణానికి ఇప్పటివరకు వారికి వచ్చిన ఆదాయంలో ప్రభుత్వానికి కొంత చెల్లించవలసిన అవసరం ఉంది, బఫర్ జోన్ లో ఏటువంటి కట్టడాలకు అనుమతులు లేవు, అయినప్పటికీ వాటికి పర్మిషన్లు ఇచ్చిన అధికారులు ఆ శాఖ బాధ్యులైన మంత్రులను కూడా వదిలిపెట్టకుండా కచ్చితంగా కేసులు పెట్టాలి. కల్వకుంట్ల కవిత బెయిల్ పై విడుదలవుతున్న అంశాన్ని వారి రాజకీయ లబ్ధి కోసం కొందరు బిజెపి బీఆర్ఎస్ తో కలుస్తుందని, మరికొందరు టిఆర్ఎస్ కాంగ్రెస్ తో ఏకమవుతుందని అనేకమైనటువంటి ఆరోపణలు చేయడం తగదు ఒక ఆడపిల్లను ఆడపిల్లగా చూడడం మన సంస్కారం అందుకే ఆడపిల్లపై రాజకీయం వద్దు. సెప్టెంబర్ 17 తెలంగాణ విలీన దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని కోరారు అదేవిధంగా ఆరోజు సెప్టెంబర్ 17న జరిగిన వెట్టి చాకిరి విముక్తి కోసం భూమికోసం భుక్తి కోసం ఎందరో కమ్యూనిస్టుల అమరవీరుల త్యాగాలను పాఠ్యాంశాలలో చేర్చాలని వారి డిమాండ్ అదేవిధంగా అమరవీరులను స్మరిస్తూ సెప్టెంబర్ 11 నుండి 17 వరకు భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు చేపట్టినట్లు వారు తెలిపారు. రైతు రుణమాఫీ పై ఇప్పటివరకు ప్రభుత్వం ఎంతవరకు రుణ మాఫీ చేసిందో అధికారికంగా ప్రభుత్వం ప్రకటిస్తూ ఇంతవరకు 18 వేల కోట్ల రూపాయలు మాఫీ జరిగిందని, వ్యవసాయ శాఖ బాధ్యులు తుమ్మల నాగేశ్వరరావు గారు తెలిపారు వారు అనుకున్న టార్గెట్ ప్రకారం 31 వేల కోట్లు కాకుండా, పాత లెక్కల ప్రకారం 40 వేల కోట్లు అవసరం అవుతుందని, కొన్ని సాంకేతిక లోపాల వల్ల ఆధార్ రేషన్ కార్డ్ లింక్ కాకపోవడంతో కొంత పట్టా సమస్య ఉండడంతో ఈ రుణమాఫీ జరగలేదని, అదేవిధంగా చిన్న స్థాయి ప్రభుత్వ ఉద్యోగులను కూడా నాలుగు మూడు నుండి ఐదు ఎకరాలు ఉన్నవారికి కూడా పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయడానికి ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ సమావేశంలో వారితో పాటు సిపిఐ జాతీయ నాయకులు పల్లా వెంకటరెడ్డి, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శులు తక్కళ్ళపల్లి శ్రీనివాస్, బాల మల్లేష్, పాల్గొన్నారు.

# శ్రామికుల పక్షాన పోరాడేది ఏఐటీయూసీ

## శ్రమ చేసే వారిని ఐక్యం చేసింది ఏఐటీయూసీ నే. ఏఐటీయూసీ ద్వితీయ మండల మహాసభలో సాబీర్ పాషా.




భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): సుజాతనగర్ : రైతులు శ్రామికులు ఉత్పత్తి అనుబంధ రంగాలు శ్రమ చేసేవారు అంతా కార్మికుల అని కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడేది ఏఐటీయూసీ మాత్రమేనని సిపిఐ జిల్లా కార్యదర్శి ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్.కె సాబీర్ పాషా అన్నారు. బుధవారం కొత్తగూడెం నియోజకవర్గం సుజాతనగర్ మండల కేంద్రంలోని రజబ్ అలీ భవన్లో ఏఐటీయూసీ ద్వితీయ మండల మహాసభ దండు నాగేశ్వరరావు వీర్ల మల్లేష్ అధ్యక్షతన జరిగింది ముందుగా వందలాది కార్యకర్తలతో ర్యాలీగా బయలుదేరి సుజాతనగర్ మెయిన్ సెంటర్ లోని ఏర్పాటుచేసిన ఏఐటీయూసీ జెండాను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో సాబీర్ పాషా మాట్లాడుతూ గ్రామీణ పేదలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆటో కార్మికులు ఆశా వర్కర్లు మిడ్ డే మీల్స్ అంగన్వాడీలు రైస్ మిల్ హా మాలీలు వ్యవసాయ కార్మికులు సమస్యలపై పోరాటం చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు గతంలో కార్మికులు పోరాడాల్సిన పరిస్థితి ఉండేదని ఇప్పుడు రైతులు సమస్యలపై పోరాడాల్సివల్సి నా పరిస్థితి ఏర్పడిందన్నారు రైతులకు గిట్టుబాటు ధర రైతు భరోసా రుణమాఫీ సమస్యలు ప్రభుత్వాలు మారిన సమస్యల పరిష్కరి కాలేదన్నారు కొత్తగూడెం ఎమ్మెల్యే సాంబశివరావు అసెంబ్లీలో అన్ని రంగాల కార్మికుల సమస్యలపై మాట్లాడారని తెలిపారు. పెట్రోల్ డీజిల్ లో జీఎస్టీ పరిధిలోకి తేవాలని పెన్షన్లు రేషన్ కార్డులు ఇల్లు అర్హులైన వారందరికీ ఇవ్వాలని ప్రభుత్వానికి సూచించారు ఏఐటీయూసీ ని బలపరచాలని ఎర్ర జెండా నిరంతరం పోరాటాల వల్ల ప్రజా సమస్యలను పరిష్కారం జరుగుతుందన్నారు. అనంతరం ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆటో డ్రైవర్లు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వాలు మారిన ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయలేదని మహాలక్ష్మి పథకంతో ఆటో డ్రైవర్లు నష్టపోయారని అన్నారు సెప్టెంబర్ 22వ తేదీన ఆటో యూనియన్ రాష్ట్ర మహాసభలు కొత్తగూడెంలో జరుగుతున్నాయని ఈ లోపు ఆటో డ్రైవర్ల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి సమస్యలను పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన నిర్వహించి స్తంభింప చేస్తామని సభా వేదికగా హెచ్చరించారు అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగుల గుర్తిస్తామని ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు ఏమయ్యాయి అని ప్రశ్నించారు కార్మికుల పక్షాన ఎన్నికల ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే ఈ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు అనంతరం ఏఐటీయూసీ మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలోఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి జక్కుల రాములు, మాజీ ఎంపీపీ భూక్య పద్మావతి సిపిఐ మండల కార్యదర్శి భూక్యా దస్రు, సహాయ కార్యదర్శి కుమారి హనుమంతరావు, పొదిల శ్రీనివాసరావు, ఏఐటీయూసీ మండల అధ్యక్షులు వీర్ల మల్లేష్, వీర్ల దుర్గాప్రసాద్ ,మాజీ ఎంపీటీసీలు మురళి గణేష్, రైతు సంఘం నాయకులు తాళ్లూరి పాపారావు ,నాయకులు బొడ్డు కేశవరావు ,తాళ్లూరి ధర్మారావు, గోపి , సురేష్, అంగన్వాడి లు ఆశా వర్కర్స్ మిడ్ డే మీల్స్ ఆటో రవాణా రంగ కార్మికులు భవన నిర్మాణ కార్మికులు అమాలి కార్మికులు పెయింటింగ్ వర్కర్స్ రైతులు కార్మికులు కర్షకులు తదితరులు పాల్గొన్నారు.

## శివంపేట మండల నూతనంగా విచ్చేసిన ఎమ్మార్వో కమలాద్రి గారిని కలిసి సన్మానం చేసిన

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొడకంచి సుదర్శన్ గౌడ్, మండల నాయకులు



నర్సాపూర్ **(గౌతమ్ న్యూస్):** శివంపేట మండల నూతనంగా విచ్చేసిన ఎమ్మార్వో కమలాద్రి గారిని కలిసి సన్మానం చేయడం జరిగింది. అలాగే నూతనంగా సిమెంట్ షాపు ప్రారంభోత్సవం చేసిన గోల యాదగిరి యాదవ గారికి శుభాకాంక్షలు తెలియజేసి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్ బ్లాక్ కాంగ్రెస్ బసంపల్లి శ్రీనివాస్, జంగా వెంకటేష్, ఎక్స్ ఎన్ పి టి సి కొడకంచి శ్రీనివాస్ గౌడ్, తిరుపతి రాథోడ్ ఎస్టీ సెల్ మండల ప్రెసిడెంట్, కాముని నాగేష్, కాముని నాగేష్, సూర్యం చౌహన, మాజీ సర్పంచ్ రవి నాయక్, హరిబాబు, నందకిషోర్,మల్లేష్ తదితరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేసిన ఆపద్బాంధవుడు ప్రముఖ సంఘ సేవకులు

### తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా



నర్సాపూర్ **(గౌతమ్ న్యూస్):** శివంపేట మండలం చండి గ్రామానికి చెందిన రెండు బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం 1. గ్రామానికి చెందిన ఉప్పరి బాలయ్య ఇటీవల అనారోగ్యం కారణం వల్ల



మృతి చెందడం జరిగింది, మృతి చెందిన విషయాన్ని గ్రామస్తుల ద్వారా తెలుసుకొని, వారి కుటుంబానికి పరామర్శించిన, ప్రముఖ సంఘ సేవకులు, తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా, ఆర్థిక సాయం నగదు, 5000 వేల రూపాయలు అందజేయడం జరిగింది 2. శివన్న గారి గోపాల్ ఇటీవల మృతి చెందడం జరిగింది, ఆ బాధిత కుటుంబానికి పరామర్శించి,ఆర్థిక సాయం నగదు,5000 వేల రూపాయలు మరియు నెలకు సరిపడే నిత్యవసరకులు అందజేశారు. తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు ఎల్లవేళలా నాకు తోచిన సహాయ సహకారాలు అందజేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో, తాజా మాజీ సర్పంచ్ ఉమా అనిల్ ప్రసాద్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ వెంకటేశ్వర్లు, గ్రామ కమిటీ అధ్యక్షులు ముత్యంరెడ్డి, గ్రామ యూత్ అధ్యక్షులు ప్రవీణ్ గౌడ్, నవీన్ కుమార్, వెంకట్ రెడ్డి, బాల్ రెడ్డి, ఆంజనేయులు ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎల్లేశం. తదితరులు పాల్గొ

## కళ్యాణ లక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణి చేసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య





బయ్యారం **(గౌతమ్ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రంలో స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో 61 కల్యాణ లక్ష్మి, 30 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య చేతుల మీదగా అందించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలో మొక్కలు నాటి పాఠశాలకు పారీ గోడ మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. బయ్యారం గ్రామంలో ఇటీవలే మరణించిన ట్రాక్టర్ డ్రైవర్ మొగిలిచర్ల కృష్ణ కుటుంబ సభ్యులను పరామర్శించి కృష్ణ చిత్ర పటానికి పూలతో నివాళులు అర్పించారు. అజ్మీరా భవాని, చిర్ర సాంబయ్య కుటుంబ సభ్యులను మరియు అనారోగ్య బారిన పడిన బానోత్ లక్ష్మా లను తీగల వెంకటయ్య ను పరామర్శించారు. బయ్యారం పెద్దచెరువు తూముల వద్ద ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ప్రతేక పూజలు నిర్వహించి నీటిని ఈ రోజు విడుదల చేశారు. అనంతరం వర్షాలు పడే అవకాశం తక్కువగా ఉన్నందున మండలంలో దిగువస్థాయి పొలాలకు నీరందే విధంగా నీటిని విడుదల చేయాలని పారుదల శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.. కోటగడ్డ గ్రామం నుండి కొత్తపేట వస్తున్న మార్గమధ్యలో ఉన్న ప్రధాన పంట కాలువలో జరుగుతున్న మరమ్మత్తు పనులను ఎమ్మెల్యే గారు పరిశీలించారు. ఈ కాలువ నుండి పంటలకు నీరు విడుదల చేసే సమయం ఆసన్న మైందని త్వరగా పూర్తి చేయాలని పలు సూచనలు చేశారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య బుధవారం గంధంపల్లి లో జరిగిన కొల్లిపాక సురేష్ గారి కుమార్తె ఫంక్షన్ కు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, మండల అధ్యక్షులు కంబాల ముసలయ్య, డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి, వేల్పుల శ్రీనివాస్ రెడ్డి,జిల్లా పార్టీ కార్యదర్శి భూక్యా ప్రవీణ్ నాయక్,మాజీ ఎంపీటీసీ సనప సోమేష్, మోహన్, మాజీ సర్పంచ్ పోలేబోయిన వెంకటేశ్వర్లు బాబా నాయకులు నాయిని శ్రీనివాస్ రెడ్డి,రాసమళ్ళ నాగేశ్వరావు,తమ్మిశెట్టి వెంకటపతి,చల్లా సురేష్, మంగీలాల్, రెవెన్యూ అధికారులు, ఇరిగేషన్ అధికారులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

## కామ్రేడ్ మంగ్యాకు విప్లవ జోహార్లు




బయ్యారం **(గౌతమ్ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా బయ్యారం:.. సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ సీనియర్ నాయకులు కామ్రేడ్ బానోతు మంగ్యాకు విప్లవ జోహార్లు అర్పించారు.బయ్యారం మండలం కారుకొండ శివారు చర్లపల్లి తండాకు చెందిన బానోతు మంగ్యా అనారోగ్యంతో గత రాత్రి మృతి చెందాడు.సిపిఐ(ఎంఎల్ )న్యూడెమోక్రసీ సభ్యుడిగా అనేక ఆటుపోట్లు, కష్టాలు ఎదురైన సమయంలో కామ్రేడ్ మంగ్యా పార్టీ వెనకాల దృడంగా నిలబడ్డాడు. 2006 స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలపై దాడులు, నిర్బంధం కొనసాగుతున్న కాలంలో పార్టీ తరఫున ఉమ్మడి కంబాలపల్లి గ్రామపంచాయతీ వార్డు సభ్యుడిగా పోటీ చేసి నెల రోజులపాటు పంచాయతీలో నాయకులతో కలిసి విస్తృతంగా ప్రచారం నిర్వహించి పార్టీ గెలుపుకు కృషి చేశాడు. వయోభారం, తీవ్ర అనారోగ్యం వెంటాడుతున్న చివరిదాకా పార్టీ వెనకాల నిలిచిన నిలిచిన కామ్రేడ్ మంగ్యా మృతదేహంపై పార్టీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య, పార్టీ సబ్ డివిజన్ కార్యదర్శి మోకాళ్ళ మురళీకృష్ణ, పార్టీ మండల నాయకులు మేకపోతుల నాగేశ్వరరావు, కొదుమూరి నాగేశ్వరరావు,రవి తదితరులు ఎర్రజెండా కప్పి నివాళులర్పించారు

## శంషాబాద్‌లో ఓయో హెూటల్ నిర్వాహకుడి నిర్వాకం..

# రూమ్స్‌లో సీసీ కెమెరాలు పెట్టి..

శంషాబాద్ **(గౌతమ్ న్యూస్):** శంషాబాద్‌లో ఓయో హెూటల్ నిర్వాహకుడి నిర్వాకం తాజాగా వెలుగు చూసింది. హెూటల్ గదిలో రహస్య సీసీ కెమెరాను హెూటల్ నిర్వాహకుడు ఏర్పాటు చేశాడు. రూమ్ అద్దెకు తీసుకున్న వ్యక్తుల అశ్లీల చిత్రాలను చిత్రీకరించి బాధితులను ఓయో హెూటల్ నిర్వాకుడు బెదిరిస్తున్నాడు. హెూటల్ నిర్వాహకుడి బాధను ఎదుర్కొంటున్న ఓ జంట పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో పోలీసులు హెూటల్‌ను తనిఖీ చేసి రహస్య సీసీ కెమెరాలను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని అదుపులోకి తీసుకొని పోలీసులు విచారణ చేపట్టారు. నిందితుడు వద్ద నుంచి రెండు ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఘటనపై కేసు నమోదు చేసుకుని రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఓయో రూమ్స్ ఎక్కువగా అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా నిలుస్తున్నాయి. ఈ క్రమంలోనే దీనిని క్యాష్ చేసుకునేందుకు నిర్వాహకులు సిద్ధమవుతున్నారు. గ్రేటర్ వ్యాప్తంగా ఎక్కడపడితే అక్కడ విచ్చల విడిగా ఓయో హెూటళ్లు వెలిశాయి. ఇవి యువతీయువకులు ఏకాంతంగా గడిపేందుకు బెస్ట్ లొకేషన్‌గా మారుతున్నాయి. కొన్ని ఓయో రూమ్స్ డ్రగ్స్‌కు కూడా కేంద్రాలుగా మారుతున్నాయి. ఆన్ లైన్ లో రూమ్స్ బుక్ చేసుకుంటున్న యువత గదులలో విచ్చల విడిగా మద్యం సేవిస్తూ.. డ్రగ్స్ తీసుకుంటున్నారు. గదులలో ఇద్దరికి మించి మూడవ వ్యక్తికి అనుతించకపోవడంతో వీటి పట్ల యువతీ, యువకులు ఆకర్షితులవుతున్నారు. ఇలాంటి వ్యవహారాలన్నింటినీ ఓయో హెూటల్ నిర్వాహకులు క్యాష్ చేసుకుంటున్నారు. ఆన్ లైన్ బుకింగ్స్ చేసే హెూటళ్లు కొన్ని ధనార్జనే ధ్యేయంగా పని చేస్తున్నాయి . ఓయో లాడ్జీలలో సీసీ కెమెరాలు




ఏర్పాటు చేయాలని చెబితే నిర్వాహకులు ఏకంగా రూమ్స్‌లోనే సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నారు. యువతీయువకులు ఏకాంతంగా గడిపిన దృశ్యాలను చూపించి వారిని చెదిరించి డబ్బులు వసూలు చేస్తున్నారు. బయటపడితే ఎక్కడ ఇబ్బందులు తలెత్తుతాయోనని అడిగినంత డబ్బును ఏదో ఒకరకంగా తీసుకొచ్చి యువతీయువకులు ముట్టజెబుతున్నారు. శంషాబాద్‌లో జరుగుతోంది ఇదే. గదుల కోసం వచ్చే వారి ఆధార్ , ఇతర గుర్తింపు కార్డులు తీసుకోవాలని పోలీసులు చెబుతున్నా నిర్వాహకులు మాత్రం పెడచెవిన పెడుతున్నారు. ఓయో రూమ్స్ పట్ల సమాజంలోనూ ఒక రకమైన భావన ఏర్పడింది. ఇవి అసాంఘిక కార్యకలాపాలకు నిలయమని పేరు రావడంతో దంపతులు ఎవరైనా సరే.. ఈ ఓయో రూములకు వెళ్లాలంటేనే భయపడుతున్నారు.

# 'జనధన్'కు పదేళ్లు.. ప్రధాని మోదీ ప్రత్యేక పోస్టు

దిల్లీ **(గౌతమ్ న్యూస్):** దేశ ప్రజల సమ్మిళిత ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి జనధన్ యోజన పథకానికి పదేళ్లు పూర్తయింది. ప్రధాని నరేంద్ర మోదీ పాలనలో సమ్మిళిత అభివృద్ధికి తోడ్పేందుకు రూపొందించిన ఎన్నో ఆర్థిక పథకాల్లో ఇదీ ఒకటి. ఈ సందర్భంగా ప్రధాని 'ఎక్స్' (ట్విటర్) వేదికగా హర్షం వ్యక్తం చేశారు. ఈ పథకం విజయవంతం చేసిన లబ్ధిదారులకు అభినందనలు తెలిపారు. "సమ్మిళిత ఆర్థికాభివృద్ధి పెంపొందించడంతో పాటు కోట్లాది మందికి.. ముఖ్యంగా మహిళలు, యువత, అణగారిన వర్గాలకు గౌరవాన్ని అందించడంలో ఈ పథకం అత్యంత ముఖ్యమైంది. ఇది దేశ ప్రజల గౌరవం, సాధికారత, దేశ ఆర్థిక వ్యవస్థను వృద్ధి బాటలో నడిపేందుకు ఎంతో ఉపయోగపడింది" అని ప్రత్యేక పోస్టులో ప్రధాని పేర్కొన్నారు. దేశంలో ప్రతి కుటుంబానికి కనీసం ఒక్క బ్యాంకు ఖాతా అయినా ఉండేటట్లు చూడటం జన్ధన్ పథకం ప్రధాన లక్ష్యం. "మీలో చాలా మంది ముఖ్యంగా యువత.. ఈ పథకం ఎందుకు అంత ముఖ్యమైందని ఆలోచిస్తారు..? ప్రస్తుత పరిస్థితుల్లో అన్నింటే ముఖ్యంగా ప్రతి ఒక్కరికి బ్యాంకు ఖాతా ఉండడం ఎంతో ముఖ్యం. ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి రాకముందు వరకు దాదాపు ఎన్నో సామాన్య కుటుంబాలకు బ్యాంకింగ్ సేవలు అందుబాటులో లేవు. దీని వల్ల సామాన్యుల సొత్తు చోరీ గురయ్యే అవకాశాలు ఎక్కువగా ఉండేవి. ఆర్థిక భద్రత లేకపోవడంతో ప్రజల ఆశలు కలలుగా మిగిలేవి" అని అన్నారు. "జన్ధన్ యోజన ప్రారంభించినప్పుడు.. దాని చుట్టూ ఉండే సమస్యలు, సందేహాలు నాకు ఇంకా గుర్తున్నాయి. ఇంత పెద్ద సంఖ్యలో ప్రజలను బ్యాంకింగ్ వ్యవస్థలోకి తీసుకురావడం సాధ్యమవుతుందా..? అనే ప్రశ్నలు ఎదురయ్యాయి. కానీ, ఈ



ప్రయత్నం మంచి మార్పుకు దారి తీస్తుందని నమ్మాను. 53 కోట్ల మందికి పైగా ప్రజలు బ్యాంకు ఖాతాలను కలిగి ఉన్నారు. ఇది ఊహించని పరిణామం. ప్రస్తుతం ఈ ఖాతాల్లో డిపాజిట్ల బ్యాలెన్సు రూ.2.3 లక్షల కోట్లు. వీటిలో 65 శాతానికి పైగా గ్రామీణ, సెమీ అర్బన్ ప్రాంతాల వారు ఉండడం విశేషం. అంతేకాకుండా ఈ పథకం ద్వారా మహిళా సాధికారతను సాధించాం. దాదాపు 30 కోట్ల మందికి పైగా మహిళలను బ్యాంకింగ్ వ్యవస్థలోకి తీసుకురాగలిగాం" అని ప్రధాని పేర్కొన్నారు.

## సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మల్లం వెంకటేశం

హైదరాబాద్ **(గౌతమ్ న్యూస్):** సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ జాతీయ అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్,జాతీయ ఉపాధ్యక్షులు ఏటి ఆంజనేయులు,రాష్ట్ర అధ్యక్షులు ఎలిగేండ్ల వెంకటేష్ ఆదేశాల మేరకు బుదవారం జాతీయ ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సురా స్రవంతి మల్లం వెంకటేశంను రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మల్లం వెంకటేశం మాట్లాడుతూ తనపై నమ్మకంతో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించిన జాతీయ అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ కు మరియు జాతీయ ఉపాధ్యక్షులు ఏటి ఆంజనేయులు కు,రాష్ట్ర అధ్యక్షులు ఎలిగేండ్ల వెంకటేష్ కు, జాతీయ ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్ కు, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సురా స్రవంతి కు కృతజ్ఞతలు తెలిపారు. సమాచార హక్కు చట్టం పూర్తి స్థాయిలో అమలు కావడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారుల నుంచి సహకారం లభించడం లేదన్నారు. అధికారుల్లో జవాబుదారితనం కొరవడిందన్నారు. సమాచారం కోసం దరఖాస్తు చేసుకున్న 30 రోజుల్లో ఆ వ్యక్తికి కోరిన సమాచారం అందించాల్సిన బాధ్యత ఆయా అధికారులపై ఉందన్నారు. నిర్ణీత సమయంలోపు అందించకపోతే అప్పిలేట్ అధికారికి అప్పీల్ చేసుకోవచ్చన్నారు. ఇక్కడా స్పందన రాకపోతే రాష్ట్ర సమాచార చట్టం చీఫ్ కమిషనర్ కు అప్పీల్ చేసుకోవాలన్నారు. కమిషన్ స్పందించి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటుందన్నారు.సమాచార హక్కు చట్టాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాజ్యాంగం కల్పించిన ఈ హక్కును నిరాకరించే అధికారం ప్రభుత్వ



వ్యవస్థలో ఏ శాఖ, అధికారికి లేదన్నారు. సంస్థ నియమ నిబంధనలకు అనుగుణంగా పనిచేస్తూ ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి బయటకు తీస్తూ సమాచార హక్కు చట్టం గురించి పౌరులకు, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడానికి కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సురా స్రవంతి,మాదగోని శ్రీనివాస్ గౌడ్, పందుల రాజు గౌడ్, బత్తుల మహేష్ గౌడ్ పాల్గొన్నారు.

## మావోయిస్టు పార్టీ చేతిలో దారుణంగా చంపబడ్డ బంటి రాధ కుటుంబానికి న్యాయం చేయండి

### జాతీయ ఎస్సీ కమిషన్ డైరెక్టర్ డాక్టర్ జి.సునీల్ ని కలిసిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర నేత కోట శివశంకర్.

భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి **(గౌతమ్ న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మారుమూల ప్రాంతంలో గత వారం రోజుల క్రితం మావోయిస్టు పార్టీ చేతిలో పోలీసుల ఇన్ఫార్మర్ అనే నెపంతో ఒక నిరుపేద దళిత మహిళ బంటి రాధను అలియాస్ నిల్సోను అతి దారుణంగా చంపి రోడ్డుపై పడి వేశారని నిరుపేద దళిత విద్యార్థిని బంటి రాధ చదువుకునే సమయంలో మావోయిస్టు పార్టీ పాటలకు మాటలకు ఆకర్షితురాలై తన యావత్ యవ్వన సమయాన్నంతా మావోయిస్టు పార్టీకి మావోయిస్టు పార్టీ ఉన్నతికి కృషిచేసి ఆఖరికి తన కుటుంబాన్ని త్యాగం చేసి మావోయిస్టు పార్టీలో ఉన్నత స్థానానికి ఎదిగి కులం అడ్డంకి తో పోలీస్ ఇన్ఫార్మర్ పేరుతో ఒక నిరుపేద దళిత మహిళను మావోయిస్టు పార్టీ అగ్రకుల నాయకత్వం బంటి రాధాను చంపివేయడం చాలా దారుణమని కోట శివశంకర్ ఆరోపించారు ఈ హత్యను పేపర్లో వచ్చిన వార్త కథనాలను మా విద్యార్థి సంఘం ఇచ్చే ఫిర్యాదును సుమోటోగా తీసుకొని మావోయిస్టు పార్టీ అగ్రనాయకత్వం పై క్రిమినల్ కేసులు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాల ప్రకారం కేసులను కొత్త క్రిమినల్ చట్టాల ప్రకారం హత్య కేసులు నమోదు చేయాలని వారి కుటుంబాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ కమిషన్ అన్ని విధాలుగా ఆదుకోవాలని వారి కుటుంబానికి



ప్రభుత్వం నుంచి ఐదు కోట్ల నష్టపరిహారం ఒక ప్రభుత్వ ఉద్యోగం 10 ఎకరాల భూమి ప్రధానమంత్రి ఆవాస్ యోజన క్రింద సొంత ఇల్లు నిర్మించి ఇవ్వాలని భవిష్యత్తులో మావోయిస్టు పార్టీలోకి ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజనలు మహిళలు ఎవరు రిక్రూట్మెంట్ కాకుండా ఎస్సీ కమిషన్ తగు విధంగా చర్యలు తీసుకొని ఒకటవ తరగతి నుంచి బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని పరిచయం చేసి భారత రాజ్యాంగంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థులకు యువజనలకు మహిళలకు ఎలాంటి హక్కులున్నాయో బాబాసాహెబ్ అంబేద్కర్ పే బ్యాక్ టు సొసైటీ వారసులుగా మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాల అధిరోహించేలాగా ఉన్నత పదవులు అధిరోహించేలాగా కమిషన్ చర్యలు తీసుకోవాలని మావోయిస్టు పార్టీ పాటలకు మాటలకు ఆకర్షితులు కాకుండా తమ జీవితాలను ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన మహిళలు నాశనం చేసుకోకుండా పెద్ద ఎత్తున జాతీయ ఎస్సీ కమిషన్ అవగాహన కార్యక్రమాలు స్కూల్లలో కాలేజీలలో హాస్టల్లో ఏర్పాటు చేయాలని భవిష్యత్తులో ఇలాంటి హత్యలు జరగకుండా కమిషన్ చర్యలు తీసుకోవాలని మావోయిస్టు పార్టీ ఇప్పటికైనా ఆత్మ పరిశీలన చేసుకొని అసలు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజనలను మహిళలని ఎవరిని కూడా మీరు రిక్రూట్మెంట్ చేసుకోకుండా మీరు పోరాటాలు మీరే చేసుకోవాలని మీ పోరాటాలకు మీరే వారే అగ్రకుల నాయకులు చేసుకోవాలని నిరుపేద దళిత మహిళ బంటి రాధ మరణానికి మావోయిస్టు పార్టీ తగిన మూల్యం చెల్లించుకోవాలని యావత్ ప్రపంచానికి క్షమాపణ చెప్పాలని నేషనల్ ఎస్సీ కమిషన్ ఆ విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకి రాష్ట్ర డిజిపి కి తగు ఆదేశాలు జారీ చేయాలని తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం జాతీయ ఎస్సీ కమిషన్ డైరెక్టర్ డాక్టర్ సునీల్ బాబు ని కలిసి విజ్ఞప్తి చేసింది వినతి పత్రం అందించిన వారిలో మంద వెంకటేశ్వర్లు, తేలూరి నాగరాజు, మంద గణేష్ ,బొక్క జయంత్ తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రబ్ కి సన్మానం



మెట్ పల్లి(గౌతమ్ న్యూస్): పట్టణం లో నూర్ బాషా (ముస్లీం) సంఘం ఎన్నికల్లో ఇటీవల అబ్దుల్ రబ్ విజయం సాధించగా బుధవారం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో శాలువాలతో ఘనగా సన్మానించారు. ఈ సందర్భగా జిల్లా అధికార ప్రతినిధి, ప్రముఖ న్యాయవాది వడ్డేపల్లి శ్రీనివాసన్ మాట్లాడుతూ, రబ్బు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని, సంఘ సభ్యులకు మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం జిల్లా నాయకులు పిప్పెర శేఖర్, బిజెపి నాయకులు గుంటుక హన్మాండ్లు, భోగ దత్తాత్రేయ, మిట్టపల్లి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఎలాంటి షరతులు లేకుండా చేయాలనీ తాసిల్దార్ కు వినతి పత్రం !!




టేకులపల్లి(గౌతమ్ న్యూస్): కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ప్రతి రైతుకు ఎలాంటి ఆంక్షలు లేకుండా 2 లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ జిల్లా కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా బుధవారం టేకులపల్లి మండల తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది అనంతరం తహసిల్దార్ కి వినతి పత్రం సమర్పించడం జరిగింది.ఏఐకేఎంఎస్ మండల అధ్యక్షులు ఎట్టి నరసింహారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ మండల కార్యదర్శి గూగుల్ రామచందర్ ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు డి ప్రసాదు సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి కల్తి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గారెంటీలలో రైతు రుణమాఫీ ఒకటిని బ్యాంకులో రుణం ఉన్న ప్రతి రైతు రుణం మాఫీ చేయాలని. ఎలాంటి ఆంక్షలు పెట్టకుండా కొర్రీలు పెట్టకుండా తక్షణమే చిత్తశుద్ధితో రుణం మాఫీ చేయాలని డిమాండ్ చేసారు ఈ కార్యక్రమంలో ఏ ఏ కె ఎమ్ ఎస్ నాయకులు కల్తీ స్వామి, పెనక లక్ష్మి , ఈసాల నారాయణ, పూనం లక్ష్మి, పూసం రుక్కమ్మ, సర్వన్ తదితరులు పాల్గొన్నారు.

## శివంపేట్ నూతన ఎమ్మార్వో ను మర్యాదపూర్వకంగా కలిసినా

### బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పబ్బా రమేష్ గుప్తా



నర్సాపూర్ (గౌతమ్ న్యూస్): శివంపేట్ నూతన ఎమ్మార్వో కమలాద్రి గారిని మర్యాదపూర్వకంగా కలిసిన బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు పబ్బ రమేష్, ఎదులాపూర్ మాజీ సర్పంచ్ కల్లూరు వెంకటేష్, శివంపేట గ్రామ కమిటీ అధ్యక్షులు ముద్ద గళ్ళ లక్ష్మీ నరసయ్య, కిషన్ నాయక్, రాజు నాయక్ కలవడం జరిగింది

## వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి సన్మానం..



మెట్ పల్లి (గౌతమ్ న్యూస్): వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ని కలిసి మెట్పల్లి 7వ వార్డ్ ఇంచార్జ్ అబ్దుల్ జాకీర్ శాలువాతో సన్మానించారు. రాష్ట సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు. పట్టణం అధ్యక్షుడు జెట్టి లింగం.. కాంగ్రెస్ మైనారిటీ నాయకులు ,షకీల్,ముఖిమ్,.. తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు భాషా దినోత్సవం

మెదక్(గౌతమ్ న్యూస్):

తెలుగంటే మనసుని హత్తుకునే అమ్మ
తెలుగంటే అమ్మ పలుకు
తెలుగంటే రేపటి వెలుగు
తెలుగంటే తొలకరి చినుకు
తెలుగంటే తోటి మిత్రులతో చెలిమి
తెలుగంటే తెగిపోని బంధం
తెలుగంటే ఆరు రుచులు సమ్మేళనం
తెలుగంటే సంస్కృతి సాంప్రదాయం
తెలుగంటే తరతరాల చెరగని అనుబంధం
తెలుగంటే రేపటి వెలుగు
తెలుగంటే తెరిచిన పుస్తకం
తెలుగంటే విరబూసిన ఇంద్రధనస్సు
తెలుగంటే ఆరని అగ్నికణం
తెలుగంటే చేదిరిపోని మచ్చ
తెలుగంటే అనురాగ ఆప్యాయత
తెలుగంటే దాహం తీరని భాష
తెలుగంటే కవుల కలము
తెలుగంటే గిడుగు వారి అంశ
తెలుగంటే ప్రకృతికి వెలుగు
తెలుగంటే రచయితల రాగాలు
తెలుగంటే జలజల ధారల పద్యాలు




తెలుగంటే సప్తస్వరాల సంకలనం
తెలుగంటే అష్టదిగ్గజాల అవతరణ
తెలుగంటే త్రివేణి సంగమం
తెలుగంటే ధైర్యం ఎదురించే భాష
తెలుగంటే తెగింపు
తెలుగంటే గర్వం
తెలుగంటే విరబూసిన చెట్టు
తెలుగంటే ఇంటి తోరణం
తెలుగంటే ఉదయించే భవిష్యత్తు
తెలుగంటే మాతృభాష స్వామి(ఎం. ఏ, బి.ఇ. డి )

# వనపర్తి ఆర్టీవో కార్యాలయంలో నిలిచిపోయిన సేవలు!!

### పనిచేయని కంప్యూటర్లు కాలిపోయిన హార్డ్ డిస్క్!! ఉపాధి కోల్పోయిన ఏజెంట్లు జిల్లా డిటిఓ నిర్లక్ష్యం!!




నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): ఏ ప్రభుత్వం మారిన రాష్ట్ర ప్రభుత్వంలో పనిచేస్తున్న అధికారులు నిర్లక్ష్యం వల్ల తెలంగాణ ప్రజల కష్టాలు తప్పడం లేదు, ఇందుకు ప్రత్యేక సాక్షం వనపర్తి జిల్లా కేంద్రంలోని జిల్లా ట్రాన్స్ పోర్ట్ కార్యాలయం నిదర్శనం వనపర్తి జిల్లా కేంద్రంలోని నాగవరం గ్రామ సమీపంలో ప్రజలకు వాహనదారులకు అందుబాటులోని జిల్లా ట్రాన్స్ పోర్ట్ కార్యాలయం ఈ మధ్యకాలంలో అవినీతి అక్రమాలకు నిలయంగా మారడమే కాక



ప్రతిరోజు ఏదో ఒక సమస్యతో కార్యాలయం మూతపడుతుందని వాహనదారులు ఆరోపిస్తున్నారు, జిల్లాలో వివిధ ప్రాంతాలకు వెళ్లి డ్రైవింగ్ లైసెన్స్ కోసం ఇతర అవసరాల కోసం జిల్లా ట్రాన్స్పోర్ట్ కార్యాలయానికి వేల రూపాయల డబ్బులు ఖర్చు చేయక తప్పడం లేదని ప్రజల ఆరోపిస్తున్నారు, గత వారం రోజుల నుంచి వనపర్తి జిల్లా ట్రాన్స్పోర్ట్ ఆఫీస్,(డి టి ఓ) కార్యాలయంలో కార్యకలాపాలు నిలిచిపోయాయి, కంప్యూటర్ లో వచ్చిన లోపాలు సమస్యల వల్ల ఇబ్బంది జరుగుతుందని అందువల్లనే వారం రోజుల నుంచి డిటిఓ కార్యాలయంలో కార్యకలాపాలు నిలిచిపోయినట్లు అక్కడ ఉన్న సిబ్బంది తెలిపారు, వాస్తవానికి వనపర్తి జిల్లా రవాణా శాఖ అధికారి అందుబాటులో లేకపోవడం హైదరాబాద్ నుంచి ప్రతినిత్యం రాకపోకలు చేయడం ఉదయం 12 గంటల తర్వాత కార్యాలయానికి వచ్చి మొక్కుబడిగా తన పని ముగించుకొని తిరిగి హైదరాబాద్ వెళ్లడం ఆమె ఇష్ట రాజ్యంగా ప్రవర్తిస్తుందని జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు వాహనదారులు ఆరోపిస్తున్నారు, ఒక జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ ఉన్నప్పటికీ ఒక జిల్లా ట్రాన్స్ పోర్ట్ అధికారి కార్యాలయం లో పది రోజుల నుంచి సేవలు పట్ల విమర్శలు వస్తున్నాయి, జిల్లా కేంద్రానికి దూరంలో ఉన్నంత మాత్రాన డిటిఓ కార్యాలయంలో అవినీతి విచ్చలవిడిగా దోపిడికి గురి చేస్తున్న కూడా సంబంధిత శాసనసభ్యులు జిల్లా కలెక్టర్ పట్టించుకోవడంలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు అనేక కారణాల పేరుతోనా జిల్లా ట్రాన్స్ పోర్టు కార్యాలయం అవినీతి కేరాఫ్ అడ్రస్ గా మారిందని ప్రజలు అంటున్నారు, వనపర్తి జిల్లా రోడ్డు ట్రాన్స్పోర్ట్ కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బంది కూడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ కార్యాలయానికి వస్తున్న ప్రజల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తూ చెలగాట మారుతున్నారని ఏ ఒక్క చిన్న పనికి కూడా డబ్బులు వసూలు చేస్తున్నారని ప్రతినిత్యం కార్యాలయానికి వస్తున్న వాహనదారులతోపాటు లైసెన్స్ దారులు ఆరోపిస్తున్నారు, గత వారం రోజుల నుంచి జిల్లా ట్రాన్స్పోర్ట్ కార్యాలయంలో సేవలను నిలిచిపోయినప్పటికీ సంబంధిత అధికారులు ముఖ్యంగా జిల్లా ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ అందుబాటులో లేకుండా కిందిస్థాయి సిబ్బందితో కార్యాలయానికి వస్తున్న ప్రజలను లైసెన్స్ యజమానులను బెదిరిస్తున్నారని ప్రజలు అంటున్నారు, విచ్చలవిడిగా వనపర్తి ట్రాన్స్పోర్ట్ కార్యాలయంలో జరుగుతున్న అవినీతిని ఎందుకు ఈ ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే పట్టించుకోవడంలేదని రాజకీయ నాయకులు అనవసర విషయాల పైన ఉన్న శ్రద్ధ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ల పైన ప్రత్యేక శ్రద్ధ చూపించి ప్రజా సమస్యలను పరిష్కరించాలని ప్రజల డిమాండ్ చేస్తున్నారు, ఎన్నిసార్లు చెప్పినా బుద్ధి రావడం లేదని వనపర్తి జిల్లా ట్రాన్స్పోర్ట్ కార్యాలయం లో జరుగుతున్న అవినీతిని ప్రతి ఒక్కరు ఖండించాలని రాబోయే రోజుల్లో ఇలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోకపోతే జరిగే పరిణామాలకు పూర్తి బాధ్యత వహించక తప్పదని అక్కడ పనిచేస్తున్న వందలాదిమంది ట్రాన్స్పోర్ట్ ఏజెంట్లు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు, ట్రాన్స్పోర్ట్ కార్యాలయం మూతపడడంతో ఉపాధి కోల్పోయిన 30 కుటుంబాలు తమ తమ షాపులను మూసుకొని వీధిన పడ్డారు, ఉపాధి కోసం జీవనోపాధి కోసం రోడ్డు ట్రాన్స్పోర్ట్ డి టి వో ఆఫీస్ కార్యాలయం ముందు వేల రూపాయలు ఖర్చు పెట్టుకుని జీవిస్తున్న ఆర్టిఏ ఏజెంట్ల పరిస్థితి ఏమవుతుందని ప్రశ్నిస్తున్నారు, దీనికి ప్రధాన కారణం జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారి బాధ్యత వహించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు, కంప్యూటర్లు సంబంధిత అధికారి అందుబాటులో కార్యాలయంలో ఎందుకు ఉండడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు, విధులు బాధ్యతలను విస్మరించి నేనే రాజు నేనే దొరను నేనే జిల్లా అధికారిని అంటూ సంబంధిత అధికారి విర్రవీగుతూ అవినీతి మాయలో కూరుకుపోయిందని పదేపదే ఆరోపణలు వస్తున్నాయి, ఈ విషయం పైన రాష్ట్ర స్థాయి ట్రాన్స్పోర్ట్ కమిషనర్ జిల్లా మంత్రులు జిల్లా అధికారులు చర్యలు తీసుకోకపోతే జరగబోయే పరిణామాలకు పూర్తి బాధ్యత ప్రభుత్వం వహించక తప్పదని ప్రజలు హెచ్చరిస్తున్నారు,

# ఆర్టీసీ సమస్యలపై వనపర్తి బిజెపి వినతి పత్రం!!

### బిజెపి పట్టణ అధ్యక్షులు బచ్చు రాము వెల్లడి!!



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామని గద్దె ఎక్కిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరు గ్యారెంటీ పథకాలలో ఒకటైన మహిళాల ఉచిత బస్సు ప్రయాణం వల్ల రోజు రోజుకు పెరుగుతున్న మహిళలు మరియు విద్యార్థి, విద్యార్థినిల ప్రయాణాల వలన రద్దీ ఎక్కువగా ఉందని చాలీ చాలని బస్సులు ఉండటం వల్ల ప్రయాణికులు అధిక సంఖ్యలో బస్టాండు ఆవరణలో గంటల కొద్దీ వేచి ఉన్నారని వారికి సరైన సదుపాయాలు కల్పించడం లేదని బిజెపి వనపర్తి పట్టణ అధ్యక్షులు బచ్చు రాము ఆధ్వర్యంలో హైదరాబాదులోని ఆర్టీసీ బస్ భవన్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రత్యేక కార్యదర్శి కి వినతి పత్రం అందజేశారు, ఈ సందర్భంగా ఆర్టిసి సంస్థలో ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యల పైన డిమాండ్ల పైన ఆయన తమ వినతి పత్రంలో పేర్కొన్నారు, వనపర్తి ఆర్టీసీ బస్టాండ్ ప్రారంబించినప్పటి నుంచి ప్రయాణికులకు బస్టాండ్ లో మూత్రశాలు అంతంత మాత్రంగానే ఉన్నాయని ఇప్పటి తిరుగుతున్న జనాభా దృష్ట్యా ప్రయాణికులకు సంఖ్యకు అనుకూలంగా పుత్ర శాలలు పెంచే విధంగా తగు చర్యలు వెంటనే తీసుకొని నూతన మూత్రశాలలను ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు, అంతేకాక వివిధ కళాశాలలో పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థిని, విద్యార్థులకు ప్రత్యేక బస్సు ఏర్పాటు చేయాలని ఆయన కోరారు, బస్టాండ్ ప్రాంగణంలో ప్రయాణికులు కూర్చోడానికి మరి కొన్ని సిట్లను



ఏర్పాటు చేయాలని ప్రయాణికులు తాగడానికి మంచినీటి వసతిని కల్పించాలని బాలింతలు గర్భిణీ స్త్రీల కోసం తమ తమ చంటి పిల్లల తల్లులకు పాలు ఇవ్వడం కోసం ప్రత్యేక క్యాబిన్ లు ఏర్పాటు చేయాలని గ్రామస్థాయిలో కొన్ని చోట్ల ఒకరిద్దరు మహిళ లు ఉండి బస్సు కోసం వేచి చూస్తున్న కూడా బస్సు ఆపకుండా వెళ్తున్నారని ఆయన సందర్భంగా ఆర్టీసీ ఎండి కార్యాలయం లో ఫిర్యాదు చేశారు, దీని కారణంగా మహిళ ప్రయాణికులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు, అంతేకాక వనపర్తి డిపో నుండి తిరుపతికి బస్సు గతంలో ఉన్న బస్సు సౌకర్యాన్ని తిరిగి పునర్ ప్రారంభించాలని ఆయన కోరారు, వనపర్తి డిపో నుంచి వనపర్తి నుండి మెట్టుపల్లి, దావాజీ పల్లి దొండాయపల్లి, మాందాపూర్, బుసిరెడ్డిపల్లి, కల్వరాల వరకు గతంలో కరోనాకు ముందు ఉదయం 8:20 గంటలకు బయలుదేరుతున్న బస్సు కరోనా సమయంలో రద్దు చేశారని ప్రయాణికులు, విద్యార్థులు, 30 మంది ప్రభుత్వ ఉపాధ్యాయులు సమయానికి చేరుకోలేక తీవ్ర ఇబ్బందుల గురైతున్న విషయాన్ని ఆర్టిసి ఎండి దృష్టికి తీసుకువచ్చారు, కావున గతంలో లాగా తిరిగి ఆ బస్సును పునరుద్ధరించాలని బిజెపి నాయకులు కోరారు, ఈ పై సమస్యలను వెంటనే పరిష్కరించే విదంగా చూడాలని భారతీయ జనతా పార్టీ వనపర్తి పట్టణ శాఖ తరుపున డిమాండ్ చేస్తున్నామని వనపర్తి పట్టణ బిజెపి అధ్యక్షులు బచ్చు రాము కోరారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోఆర్డినేటర్ చిత్తారి ప్రభాకర్ వనపర్తి జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు సీతారాములు మాజీ కౌన్సిలర్ ఓబీసీ వనపర్తి పట్టణ అధ్యక్షుడు రాజనగరం నల్లబోతుల రవి కుమార్ వనపర్తి పట్టణ బిజెపి ప్రధాన కార్యదర్శి దంతూజ్ నవీన్ చారి వనపర్తి పట్టణ బిజెపి ఉపాధ్యక్షుడు శంకర్ యాదవ్ వినతి పత్రం ఇచ్చినట్లు ఆయన పేర్కొన్నారు, పై విషయాలను స్పందిస్తూ ఆర్టిసి మేనేజింగ్ డైరెక్టర్ పర్సనల్ సెక్రెటరీ స్పందిస్తూ పై డిమాండ్లను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు బిజెపి నాయకులు పేర్కొన్నారు,

## అంగరంగ వైభవంగా పారిజాతం జ్యువెల్లర్స్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్

మానుకోట జిల్లా ప్రతినిధి(గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిదిలోని నూతనంగా నిర్మించినటువంటి పారిజాతం జ్యువెల్లర్స్ బుధవారం మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళి నాయక్, వారి సతీమణి ఉమా మురళి నాయక్ ప్రారంభించారు. అదేవిధంగా వివిధ వివిధ స్టాళ్లను డాక్టర్ పాల్వాయి రాంమోహన్ రెడ్డి మున్సిపల్ చైర్మన్, మహబూబాబాద్, డిస్లే 01, 02 ప్రారంభకులు: పెనుగొండ కళ్యాణి - సమ్మారావు దంపతులు, మాలె పద్మావతి-నాగేశ్వరావు దంపతులు, మాలె సునిత - యోగీశ్వరావు దంపతులు, మాలె శివకుమారి - లక్ష్మణవు దంపతులు, సిల్వర్ డిస్లే ప్రారంభకులు: మాలె భారతమ్మ, కౌంటర్ ప్రారంభకులు:- అంచూరి మధులిక - సంతోష్ కుమార్ దంపతులు, లాకర్స్ ప్రారంభకులు : పెనుగొండ నవ్య - నలిన్ కుమార్ దంపతులు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం అనంతరం ఎమ్మెల్యే దంపతులను యాజమాన్యం వారు శాలువాలతో సత్కరించారు. ప్రారంభోత్సవానంతరం వచ్చిన ప్రతివారికి గ్రామ లక్ష్మీదేవి వెండి నాణెం బహుమతిగా ఇచ్చారు. పారిజాతం





జువెలరీ షాప్ యజమాని మాలే శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ బంగారు వెండి నగల వ్యాపారంలో అపార అనుభవంతో నమ్మకానికి నాణ్యతకు ప్రత్యేకంగా నిలుస్తాం. ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని బంపర్ ఆఫర్లు ఉన్నాయి. రెడీగా ఉన్నా వెండి వస్తువులపై ఎటువంటి కూలి తరుగు లేదు. రెడీగా ఉన్న బంగారు వస్తువులపై ఎటువంటి కూలీలు లేవు, ఎంత బంగారం కొంటే అంత వెండి వస్తువులు ఇవ్వబడును, మీ దగ్గర హోల్ మార్కు గల పాత బంగారం ఇచ్చి పది నెలల తర్వాత తరుగును లేకుండా హాల్మార్క్ బంగారాన్ని ఎత్తుకు ఎత్తు బంగారం పొందగలరు. మరియు ప్రారంభోత్సవ బహుమతులు 25 మందికి ఇవ్వబడును. ప్రతి నెల ఇన్స్టాల్మెంట్ పద్ధతిలో డబ్బులు కట్టే సౌకర్యం కలదు. నమ్మకానికి మారుపేరుగా మహబూబాబాద్ లో పారిజాతం జువెలరీ షాప్ నిలుస్తుంది అని హామీ ఇస్తున్నాము. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, మహబూబాబాద్ పట్టణ అధ్యక్షులు గణపురం అంజయ్య, పట్టణ సీనియర్ నాయకులు, పట్టణ పలు వార్డుల కౌన్సిలర్లు పోతరాజు రాజు, శ్రీను, హరి సింగ్, వార్డు నాయకులు, అధికార ప్రతినిధులు, మాజీ జెడ్పిటిసిలు, ఎంపీటీసీలు సర్పంచులు, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ వైష్ణవ కృష్ణాష్టమి నిర్వహించిన యాదవ సంఘం





మానుకోట జిల్లా ప్రతినిధి(గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ పట్టణంలో శ్రీ వైష్ణవ కృష్ణాష్టమి నీ పునస్కరించుకొని యాదవ సోదరులు అతి ప్రాచీనమైన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి వారి దేవాలయం నందు బుధవారం ఉదయం 9 గంటల నుండి అభిషేకము నిర్వహించి శోభాయమానంగా స్వామివారిని అలంకరించి భక్తుల గోత్రనామాలతో స్వామివారిని అర్చించి తీర్థప్రసాదములు వితరణ చేసి స్వామివారి అనుగ్రహం భక్తులందరికీ అందాలని భగవంతుని కోరారు. సాయంత్రం 7 గంటలకు ఊజల సేవ-బుధవారం రోజు సాయంత్రం ఊట్లు కొట్టే ఉత్సవం నిర్వహించారు. యాదవ భక్తులు ఇందులో విశేషంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. భక్తులు ప్రతి సంవత్సరం లాగానే ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారని ఆలయ అర్చకులు ముడుంబై లక్ష్మీనారాయణ చార్యులు తెలిపినారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పోతరాజు రాజు, గోగుల రాజు, పెద్దబోయిన కృష్ణ, పెద్దబోయిన రవి, జక్కుల వెంకట్, దేవరబోయిన రవి, ఉమా సాగర్, వీరన్న, వెంకన్న, రాజు తదితరులు పాల్గొన్నారు.

### బయ్యారం సిఎంసీ స్థలం గ్రామానికి చెందాలని

## జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేత



బయ్యారం(గౌతమ్ న్యూస్): బయ్యారం గ్రామంలోని సిఎంసీ స్థలం గ్రామానికే దక్కాలని కోరుతూ స్థలంలో అక్రమ కట్టడాలు వెంటనే నిలిపివేయాలని కోరుతూ బయ్యారం మండలం అఖిల పక్షం పార్టీల ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ప్లానింగ్ ఆఫీసర్ కి రాత పూర్వకంగా వినతి పత్రం సమర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిఎంసీ స్థల రక్షణ కమిటీ అధ్యక్షులు గౌని ఐలయ్య, బయ్యారం పాక్స్ ఛైర్మెన్ మూల మధుకర్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కంబాల ముసలయ్య,సిపిఐఎంల్ ప్రజాపందా జిల్లా నాయకులు ములుకూరి జగ్గన్న, బీజేపీ నాయకులు కురియాల చంద్రయ్య, వేల్పుల శ్రీనివాస్, బయ్యారం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి,సిపిఐఎంల్ న్యూడేమోక్రాసి నాయకులు,కొదుమూరి నాగేశ్వర్ రావ్, నేతగాని రాకేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రం మనుగడలో ఉన్నట్టా...లేనట్టా..

### ఆయా 2017 ,టీచర్ 2021 అనారోగ్య మరణంతో మూతపడ్డ అంగన్వాడీ.....

### ఇంచార్గ్ తో అంగన్వాడీ ఆగమాగం..



బయ్యారం (గౌతమ్ న్యూస్): , మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రంలోని ఓ అంగన్వాడీ కేంద్రం మనుగడలో లేకపోవటంతో ఆ కేంద్రం కు వచ్చే పిల్లలు నానావస్థలు పడుతూ కొంత మంది పిల్లలు ముస్తఫా నగర్ లోని అంగన్వాడీ కి,మరి కొంతమంది పిల్లలు ఎస్సీ కాలనీలోని అంగన్వాడీ కి,మిగిన పిల్లలు రంగాపురం బొడ్రాయి సమీపంలో గల అంగన్వాడీ కి పంపించాల్సిన దుస్తితి వివరాల్లోకి వెళితే మండల కేంద్రం జి.పి రోడ్ మండల పరిషత్ పాఠశాల ఆవరణలో గల అంగన్వాడీ కేంద్రంలో టీచర్ గా పనిచేస్తున్న పొడుగు కౌసల్య విధులు నిర్వహిస్తూ అనారోగ్యంతో 2021 లో మృత్యువాత పడటం,అంతకు ముందే అయాగా గా పనిచేస్తున్న షేక్ మొగిలమ్మ అనారోగ్యంతో 2017 లో మృతి చెందటం తో అక్కడి అంగన్వాడీ కేంద్రం తాత్కాలికంగా మూతపడటంతో కొంత మంది పిల్లలు ముస్తఫా నగర్ లోని





అంగన్వాడీ కి,మరి కొంతమంది పిల్లలు ఎస్సీ కాలనీలోని అంగన్వాడీ కి,మిగిన పిల్లలు రంగాపురం బొడ్రాయి సమీపంలో గల అంగన్వాడీ కి పంపించాల్సిన దుస్తితి . టీచర్ ,ఆయా మరణంతో మూతపడ్డ అంగన్వాడీ పరిసర ప్రాంత పిల్లలకు,గర్భిణులకు అంగన్వాడీ కేంద్రం లేకుండా పోయిందని అక్కడి స్థానికులు ఎన్ని మార్లు తమ గోడును వెలిబుచ్చినా సంభందిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు గా పట్టించుకోవడంలేదని ఇకనైనా అంగన్వాడీ కేంద్రాలను శాశ్వత టీచర్,ఆయా వచ్చేవరకు తాత్కాలిక టీచర్ ని ఏర్పాటు చేయాలని స్థానికులు పై అధికారులను వేడుకుంటున్నారు.

## విద్యుత్ అమరవీరులకు, విప్లవ జోహార్లు

### సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య



బయ్యారం (గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం సుద్దరేవులో విద్యుత్ అమరులకు నివాళులర్పించిన న్యూడెమోక్రసీ ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య మాట్లాడుతూ ప్రపంచ బ్యాంకు ఆదేశాల మేరకు ప్రైవేటీకరించి వినియోగదారులపై విపరీతమైన చార్జీలభారం మోపిన నాటి చంద్రబాబు ప్రభుత్వం పై వామపక్ష పార్టీలు నిర్వహించిన దశల వారి ఉద్యమం నిర్వహిస్తే ఆవుద్యమంపై చంద్రబాబు ప్రభుత్వం ఉక్కు పాదం మోపింది. 2000 సంవత్సరం ఆగస్టు 28న వామపక్షాలు ఇచ్చిన చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని రక్తపుటేరులో ముంచి ముగ్గురిని బలి తీసుకొని అనేక మందిని క్షతగాత్రులను చేశారని అన్నారు. నేడు విద్యుత్ రంగం ఎంతో కొంత ప్రభుత్వ ఆధీనంలో ఉండి ప్రజలకు కొంతమేరకైనా ఉపయోగపడుతుందంటే అది నాటి వీరోచిత పోరాటం యొక్క ఫలితమేనని ఆయన అన్నారు. విద్యుత్ అమరవీరులు ప్రపంచ బ్యాంకు, ప్రైవేటీకరణ, సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటంలో అమరులయ్యారని, వారి అమరత్వం స్ఫూర్తితో ప్రైవేటీకరణకు, కార్పొరేటీకరణకు వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. బషీర్బాగ్ విద్యుత్ పోరాట అమరులైన రామకృష్ణ, విష్ణువర్ధన్, బాలస్వాములకు విప్లవ జోహార్లు అర్పిస్తూ వారి ఆశయ సాధనకై ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్)న్యూమోక్రసీ బయ్యారం సబ్ డివిజన్ కార్యదర్శి మోకాళ్ళ మురళీకృష్ణ, పార్టీ నాయకులు బాణోత్ నరసింహ, సూర్నపాక రాంబాబు, పూనెం లింగన్న, తొగరు కొమరయ్య, మేకపోతుల నాగేశ్వరరావు, భూక్య రాము, చింత కృష్ణ, జనార్ధన్, పూనెం వెంకటేశ్వర్లు, ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు

## కామ్రేడ్ మంగ్యాకు విప్లవ జోహార్లు



బయ్యారం(గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ జిల్లా బయ్యారం:.. సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ సీనియర్ నాయకులు కామ్రేడ్ బానోతు మంగ్యాకు విప్లవ జోహార్లు అర్పించారు.బయ్యారం మండలం కారుకొండ శివారు చర్లపల్లి తండాకు చెందిన బానోతు మంగ్యా అనారోగ్యంతో గత రాత్రి మృతి చెందాడు.సిపిఐ(ఎంఎల్ )న్యూడెమోక్రసీ సభ్యుడిగా అనేక ఆటుపోట్లు, కష్టాలు ఎదురైన సమయంలో కామ్రేడ్ మంగ్యా పార్టీ వెనకాల దృడంగా నిలబడ్డాడు. 2006 స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలపై దాడులు, నిర్బంధం కొనసాగుతున్న కాలంలో పార్టీ తరపున ఉమ్మడి కంబాలపల్లి గ్రామపంచాయతీ వార్డు సభ్యుడిగా పోటీ చేసి నెల రోజులపాటు పంచాయతీలో నాయకులతో కలిసి విస్తృతంగా ప్రచారం నిర్వహించి పార్టీ గెలుపుకు కృషి చేశాడు. వయోభారం, తీవ్ర అనారోగ్యం వెంటాడుతున్న చివరిదాకా పార్టీ వెనకాల నిలిచిన నిలిచిన కామ్రేడ్ మంగ్యా మృతదేహంపై పార్టీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య, పార్టీ సబ్ డివిజన్ కార్యదర్శి మోకాళ్ళ మురళీకృష్ణ, పార్టీ మండల నాయకులు మేకపోతుల నాగేశ్వరరావు, కొదుమూరి నాగేశ్వరరావు,రవి తదితరులు ఎర్రజెండా కప్పి నివాళులర్పించారు

## మిలియన్ మార్చ్ తరహాలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ మహోత్సవం...

**డిసెంబరు 9న లక్షలాది మంది తెలంగాణ బిడ్డల సమక్షంలో వేడుక.........**

**పదేళ్ల అధికారంలో ఉన్నా గత పాలకులకు తెలంగాణ తల్లి గుర్తుకురాలేదు...**

**మేధావుల సూచన మేరకే సచివాలయం ఎదుట రాజీవ్ గాంధీ విగ్రహం.....**

**తెలంగాణ తల్లి విగ్రహ భూమి పూజ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.....**



కురవి(గౌతమ్ న్యూస్): కురవి మండల టీపీసీసీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మరియు గ్రామ అధ్యక్షుడు హరిలాల్ నాయక్ మాట్లాడుతూ పరిపాలనకు గుండెకాయ వంటి సచివాలయ ప్రాంగణంలో డిసెంబరు 9వ తేదీన తెలంగాణ తల్లి విగ్రహాన్ని



ఘనంగా ఆవిష్కరిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో జరిగిన మిలియన్ మార్చ్ తరహాలో లక్షలాది మంది తెలంగాణ బిడ్డల సమక్షంలో ఆ రోజు తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరిస్తామని ఆయన తెలిపారు. రాష్ట్ర సచివాలయం ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపనకు భూమి పూజ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం ఉదయం నిర్వహించారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ భూమి పూజ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించాలనుకున్నామని, వేద పండితులను సంప్రదిస్తే ఈ రోజు మినహా దసరా వరకు మంచి రోజులు లేవని చెప్పారన్నారు. ముందుగా నిర్ణయించిన మేరకు ఉప ముఖ్యమంత్రి కేరళ పర్యటనకు వెళ్లడం, మంత్రుల ఇతర కార్యక్రమాల్లో బిజీగా ఉండడంతో హడావుడిగా కార్యక్రమాన్ని నిర్వహించాల్సి వచ్చిందన్నారు. జైహింద్.

## కవితకు లాయర్ ఫీజు నిమిషానికి ఎంతో తెలుసా...



ఢిల్లీ, (గౌతమ్ న్యూస్): ఢిల్లీ లిక్కర్ కేసులో బీఆరెస్స్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు షరతులతో కూడిన బెయిల్ మంజూరైన సంగతి తెలిసిందే. దీంతో సుమారు ఐదున్నర నెలలు తీహార్ జైల్లో ఉన్న ఆమె మంగళవారం విడుదలయ్యారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యుల్లోనూ, బీఆరెస్స్ పార్టీ శ్రేణుల్లోనూ సంబరాలు అంబరాన్నంటుతున్నాయి. అయితే... ఈ కేసులో ఇన్ని రోజుల తర్వాత అయినా కవితకు కండిషన్స్ తో కూడిన బెయిల్ రావడంపై పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఇంత కీలక కేసులో కవిత తరుపున వాదనలు వినిపించిన న్యాయవాది ఎవరు.. ఆయన ఫీజు ఎంత.. ఆయన ఫ్లాష్ బ్యాక్ ఏమిటి అనేది ఇప్పుడు ఆసక్తిగా మారింది. అవును... ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో కవితకు బెయిల్ వచ్చింది. ఈ మేరకు ఆమె పిటిషన్ పై విచారించిన జస్టిస్ బీఆర్ గవాయ్, కేవీ విశ్వనాథన్ లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం కవితకు కండిషన్స్ తో కూడిన బెయిల్ మంజూరు చేసింది. ఈ సమయంలో... దర్యాప్తు సంస్థల తరుపున అడిషనల్ సొలిసరేట్ జనరల్ ఎస్వీ రాజు తన వాదనలు వినిపించారు. మరోవైపు కవిత తరుపున ప్రముఖ న్యాయవాది ముకుల్ రోహిత్గీ వాదనలు వినిపించారు. ఇందులో భాగంగా... కవిత బెయిల్ కు అర్హురాలని ఆయన తెలిపారు. సీబీఐ, ఈడీ దాఖలు చేసిన ఛార్జిషీట్లపై ఇప్పటికే విచారణ పూర్తయ్యిందని.. ఈ కేసులో రూ.100 కోట్లు చేతులు మారాయనేది కేవలం ఆరోపణ మాత్రమేనని అన్నారు. ఇదే క్రమంలో... కవిత ఎవరినీ బెదిరించలేదని.. ఈ కేసులో ఇప్పటికే 493 మంది సాక్షుల విచారణ పూర్తయ్యిందని.. ఈ క్రమంలో ఆమె గత 153 రోజులుగా జైల్లో శిక్ష అనుభవిస్తోందని కోర్టుకు తెలిపారు

రోహిత్గీ. ఇక.. ఆమె దేశం విడిచి వెళ్లే అవకాశం లేదని అన్నారు. ఈ సమయంలో... ఈడీ నుంచి నోటీసులు రాగానే ఆమె ఫోన్లు అన్నీ ద్వంసమయ్యాయని ఈడీ తరుపు న్యాయవాది ప్రశ్నించారు. దీనిపై స్పందించిన రోహిత్గీ... ప్రజలు ఫోన్లు, కార్లు అప్పుడప్పుడూ మార్చుకోవడం మామూలేనని బదులిచ్చారు. ఈ సందర్భంగా కవిత కు బెయిల్ పొందే అర్హత ఉందని తన వాదనలను బలంగా వినిపించారు.

### ఎవరీ లాయర్ ముకుల్ రోహత్గీ?:

ఢిల్లీ లిక్కర్ కేసులో కవితకు బెయిల్ రావడంతో ముకుల్ రోహత్గీ గురించిన చర్చ మరోసారి దేశవ్యాప్తంగా నడుస్తోంది. ముంబైలోని ప్రభుత్వ లా కాలేజీలో ఎల్.ఎల్.బీ పూర్తి చేసిన రోహిత్గీ... అనంతరం ఢిల్లీ హైకోర్టులో యోగేష్ కుమార్ సబర్వాల్ దగ్గర ప్రాక్టీస్ మొదలుపెట్టి అంచెలంచెలుగా ఎదిగారు. ఈ క్రమంలో లాయర్ వసుధ రోహత్గీని వివాహం చేసుకున్నారు. వీరికి నిఖిల్ రోగత్గీ, సమీర్ రోహత్గీ అని ఇద్దరు కుమారులున్నారు. ముకుల్ రోహత్గీని 1999 నవంబర్ లో ఐదేళ్ల పాటు భారత అడిషినల్ సొలిసిటర్ జనరల్ గా నియమించింది భారత ప్రభుత్వం. అనంతరం 2014 నుంచి 2017 వరకూ భారత అటార్నీ జనరల్ గా నియమితులయ్యారు. ఈయన తన పదవీకాలంలో ట్రిపుల్ తలాక్, మణిపూర్ నకిలీ ఎన్ కౌంటర్ కేసు, ఆధార్ కేసు వంటి పలు విజయవంతమైన కేసులను వాదించారు. ఈయన గతంలో ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తిగానూ పనిచేశారు. ప్రస్తుతం సుప్రీంకోర్టులో సీనియర్ న్యాయవాదిగా వ్యవహరిస్తున్నారు. ఈ క్రమంలోనే దేశవ్యాప్తంగా హై ప్రొఫైల్ కేసులే ఈయన వాదిస్తారనే పేరు ఉందని అంటారు. టీడీపీ అధినేత చంద్రబాబు అరెస్టై జైల్లో ఉన్నప్పుడు బెయిల్ తెప్పించిందీ రోహిత్గీనే కాగా... గతంలో జగన్ కు బెయిల్ వచ్చేలా వాదించినవారిలో రాం జత్మలానీ తర్వాత ముకుల్ రోహత్గీదే కీలక పాత్ర అని చెబుతుంటారు. ఈ క్రమంలో ఈయన గంటకు సుమారు రూ.10 లక్షల నుంచి రూ.15 లక్షలు వరకూ ఫీజు తీసుకుంటారని చెబుతుంటారు. అది కేసు తీవ్రతపై ఆధారపడి ఉంటుందని అంటారు. ఈ క్రమంలోనే తాజాగా కవిత బెయిల్ విషయంలో ఆయన నిమిషానికి రూ.17 వేల చొప్పున ఫీజు వసూలు చేశారని చెబుతున్నారు.

## దేశవ్యాప్తంగా రైళ్లపై దాడులకు కుట్ర..

### పసిగట్టిన ఇంటెలిజెన్స్



ఢిల్లీ ,(గౌతమ్ న్యూస్): దేశవ్యాప్తంగా రైళ్లపై దాడులు చేయాలంటూ భారతదేశంలోని స్లీపర్ సెల్స్‌కు టెర్రరిస్ట్ ఫర్హతుల్లా ఘోరీ హితోపదేశం చేస్తున్నట్టుగా ఉన్న ఓ వీడియోను ఇంటెలిజెన్స్ వర్గాలు గుర్తించి వెంటనే అప్రమత్తమయ్యాయి. ప్రస్తుతం పాకిస్థాన్‌లో ఉన్న పరారీలో ఉన్న జిహాదిస్ట్ ఘోరీ, పాకిస్థాన్ ఇంటర్-సర్వీసెస్ ఇంటెలిజెన్స్ సపోర్టుతో బెంగళూరులోని రామేశ్వరం కేఫ్‌లో స్లీపర్ సెల్ ద్వారా పేలుళ్లకు పాల్పడ్డాడని సమాచారం. కొన్నేళ్లుగా ఇండియన్ ఏజెన్సీల రాడార్‌లో ఉన్న ఘోరీ, ఇండియన్ రైల్వేస్‌కు చెందిన పలు రైళ్లను పట్టాలు తప్పించడానికి స్లీపర్ సెల్స్‌కు పిలుపునిస్తున్నట్లుగా వీడియోలో ఉన్నట్టు తెలుస్తోంది. ప్రెషర్ కుక్కర్లను ఉపయోగించి బాంబు పేలుళ్లకు సంబంధించిన వివిధ పద్ధతులను సైతం ఘోరీ వివరించినట్టు సమాచారం. భారతదేశంలోని పెట్రోలియం పైప్‌లైన్, హిందూ నాయకులను లక్ష్యంగా చేసుకున్నట్టుగా కూడా వీడియో ద్వారా ఇంటెలిజెన్స్ వర్గాలు గుర్తించినట్టు తెలుస్తోంది.

### గవర్నమెంట్‌ను షేక్ చేస్తాం..

ఈడీ, ఎన్ఐఏ ద్వారా భారత ప్రభుత్వం స్లీపర్ సెల్స్‌ను వారి ఆస్తులను లక్ష్యంగా చేసుకుని నిర్వీర్యం చేస్తోందని ఘోరీ వీడియోలో తెలిపాడు. తాము తిరిగొచ్చి ఇండియన్ గవర్నమెంట్‌ను షేక్ చేస్తామని వీడియోలో ఘోరీ వెల్లడించాడు. మూడు వారాల క్రితం టెలిగ్రామ్‌లో ఈ వీడియో విడుదలైనట్టు ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు తెలిపాయి. మార్చి 1న రామేశ్వరం కేఫ్‌లో జరిగిన పేలుడులో కనీసం 10 మంది గాయపడ్డారు. మార్చి 3న కేసును స్వాధీనం చేసుకున్న ఎన్ఐఏ.. ఏప్రిల్ 12న ఇద్దరు కీలక నిందితులు అద్బుల్ మతీన్ అహ్మద్ తాహా, ముస్సావిర్ హుస్సేన్ షాజిబ్‌లను అరెస్టు చేసింది. తాహా సూత్రధారి అయితే, షాజిబ్ ప్రముఖ కేఫ్‌లో ఐఈడీని పెట్టినట్టు ఆరోపణలు వచ్చాయి. కోల్‌కతాకు సమీపంలోని లాడ్జిలో నిందుతులిద్దరినీ అరెస్ట్ చేయడం జరిగింది. తాహా, షాజిబ్ ఇద్దరూ కర్ణాటకలోని శివమొగ్గ కేంద్రంగా పనిచేస్తున్న ఇస్లామిక్ స్టేట్ (ఐఎస్) మాడ్యూల్‌లో సభ్యులు. అదే మాడ్యూల్‌కు చెందిన షరీక్ 2022 నవంబర్‌లో మంగళూరులో పేలుడుకు పాల్పడ్డాడు. ఫర్హతుల్లా ఘోరీ, అతని అల్లుడు షాహిద్ ఫైసల్‌కు దక్షిణ భారతదేశంలో స్లీపర్ సెల్‌ల బలమైన నెట్‌వర్క్ ఉంది. రామేశ్వరం కేఫ్‌లో జరిగిన పేలుడు ఘటనలో నిందితులుగా ఉన్న ఇద్దరితోనూ ఫైసల్ టచ్‌లో ఉండటంతో పాటుఈ కేసులో హ్యాండ్లర్‌గా ఉన్నాడు.

### ఎవరీ ఫర్హతుల్లా ఘోరీ?

ఫర్హతుల్లా ఘోరీకి అబూ సుఫియాన్, సర్దార్ సాహబ్, ఫరూ అనే పేర్లు కూడా ఉన్నాయి. 2002లో గుజరాత్‌లోని అక్షరధామ్ దేవాలయంపై జరిగిన దాడిలో 30 మందికి పైగా మరణించిన విషయం తెలిసిందే. ఈ ఘటనతో సహా అనేక ఉన్నత స్థాయి దాడులతో ఫర్హతుల్లాకు సంబంధం ఉంది. 2005లో హైదరాబాద్‌లోని టాస్క్‌ఫోర్స్ కార్యాలయంపై జరిగిన ఆత్మాహుతి దాడి వెనుక కూడా ఆయన హస్తం ఉంది. ఘోరీ ఆన్‌లైన్ జిహాదిస్ట్ రిక్రూట్‌మెంట్ కార్యకలాపాలు చూస్తున్నాడని.. ఢిల్లీ పోలీసులు గతంలో తెలిపారు. ఘోరీ ఉగ్రవాదుల హ్యాండ్లర్ అని వారు వెల్లడించారు. కొన్ని నెలల క్రితం, పుణె-ఐఎస్ఐఎస్ మాడ్యూల్‌కు చెందిన అనేక మంది ఉగ్రవాదులను దేశవ్యాప్తంగా అరెస్టు చేయడంతో ఢిల్లీ పోలీసులు ఘోరీ పేరును రికార్డుల్లోకి ఎక్కించారు. భారత్‌లో ఐఎస్ఐ స్లీపర్ సెల్స్‌ను నిర్వహిస్తోందని.. వాటి ద్వారా దాడులకు యువకులను రిక్రూట్ చేస్తోందని అధికారులు అప్పట్లో వెల్లడించారు.

## చంచల్‌గూడ జైలులో ఖైదీల నిరాహారదీక్ష

### ఖైదీల హక్కులను గౌరవించాలని ప్రొఫెసర్ గుంటి రవి డిమాండ్




హైదరాబాద్, (గౌతమ్ న్యూస్): చంచల్‌గూడ జైలులో రాజకీయ ఖైదీల హక్కులను జైలు అధికారులు హరించి వేస్తున్నారని, వారికి న్యాయం చేయాలని సీడీఆర్ఓ (కోఆర్డినేషన్ ఆఫ్ డెమొక్రటిక్ రైట్స్) కన్వీనర్ ప్రొఫెసర్ గుంటి రవి డిమాండ్ చేశారు. చంచల్‌గూడ సెంట్రల్ జైలులో ఉన్న రాజకీయ(మావోయిస్టు) ఖైదీలు అమితాబ్ బాగ్చీ, గంగాధర్‌రావు, రాజ్‌కుమార్ పట్ల జైలు అధికారులు అమానుషంగా ప్రవర్తిస్తున్నారని, వారి హక్కులను హరిస్తున్నారని ఆరోపించారు. జైలు అధికారులు వారిని నర్మదాబారక్‌లో ఏకాంతంగా నిర్బంధించారని, వారిని కనీసం ఉదయం కూడా బయటకు రానివ్వడం లేదని తెలిపారు. సుప్రీం కోర్టు కూడా వివిధ తీర్పుల్లో దీన్ని తప్పుబట్టిందన్నారు. వీరిని గదుల్లో నిర్బంధించడాన్ని వ్యతిరేకిస్తూ ఇతర ఖైదీలు నిరాహార దీక్ష ప్రారంభించారని తెలిపారు. జైలు అధికారులు ఖైదీలతో న్యాయబద్ధంగా వ్యవహరించాలని, వారి హక్కులను గౌరవించి, వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## త్వరలో హైడ్రా పేరిట ప్రత్యేక చట్టం : రంగనాథ్



హైదరాబాద్, (గౌతమ్ న్యూస్): త్వరలో హైడ్రా పేరిట ప్రత్యేక చట్టం రూపొందించనున్నట్లు కమిషనర్ రంగనాథ్ వెల్లడించారు. దీనికి సంబంధించిన విధివిధానాలు, నిబంధనలపై ప్రభుత్వం కసరత్తు చేస్తోందన్నారు. అమల్లోకి వచ్చాక త్వరలోనే హైడ్రా పేరిట స్వయంగా నోటీసులు ఇస్తామన్నారు. హైడ్రా పేరుతో పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేస్తామని, వీటిలో ప్రజలు నేరుగా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఇప్పటివరకు తమ విచారణలో తేలిన అవినీతి అధికారులపై కేసులు నమోదు చేస్తామన్నారు. హైదరాబాద్‌లో చెరువులను ఆక్రమించిన వారి గుండెల్లో హైడ్రా దడ పుట్టిస్తోంది. హైదరాబాద్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీని రాష్ట్ర ప్రభుత్వం జులై 19న ఏర్పాటు చేసింది. హైదరాబాద్ పరిధిలోని చెరువుల సంరక్షణ, విపత్తుల నిర్వహణ, క్రీడా మైదానాలు, ప్రభుత్వ భూముల పరిరక్షణ వంటివి హైడ్రా బాధ్యతలు. చెరువుల ఎఫ్ టీఎల్ లో, బఫర్ జోన్ పరిధిలోని నిర్మాణాలను ప్రస్తుతం హైడ్రా కూల్చేస్తోంది. హైదరాబాద్ మహానగరంలో చెరువులు, కుంటల ఆక్రమణలపై హైడ్రాకు ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. బుద్ధభవన్‌లోని హైడ్రా కార్యాలయానికి మధ్యాహ్నం తర్వాత పెద్ద సంఖ్యలో ఫిర్యాదు దారులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు క్యూ కడుతున్నారు. దీంతో హైడ్రా కార్యాలయానికి రోజు రోజుకీ తాకిడి పెరుగుతోంది. మొదట్లో పదుల సంఖ్యలో వచ్చిన ఫిర్యాదులు.. హైడ్రా కఠిన చర్యలతో వందల్లోకి చేరాయి. వాటన్నింటినీ స్వీకరిస్తున్న కార్యాలయ సిబ్బంది అందులోని వివరాలను నమోదు చేసుకుంటూ కమిషనర్ దృష్టికి తీసుకెళ్తున్నారు. మరోవైపు ఫిర్యాదుదారుల తాకిడి పెరగడంతో హైడ్రా కార్యాలయం వద్ద పోలీసు బందోబస్తు పెంచారు.

## వక్ఫ్ బిల్లుకు తెలంగాణ ప్రభుత్వం వ్యతిరేకం



**హైదరాబాద్, :** చెరువుల కబ్జాలు, అక్రమ నిర్మాణాలపై హరీష్ రావుతో ఓ కమిటీ వేద్దాం.. అక్రమ నిర్మాణాలు దగ్గర ఉండి కూల్చివేద్దామన్నారు సీఎం రేవంత్ రెడ్డి. మీడియాతో నిర్వహించిన చిట్ చాట్‌లో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. మేము చేస్తున్న మంచి పనులు చూసి పార్టీలోకి వస్తాం అంటున్నారు. భయపెట్టి, బ్రతిమిలాడి ఎవర్నీ పార్టీలోకి తీసుకోవాల్సిన అవసరం లేదని, రాష్ట్రంలో కేస్ బై కేస్ విచారణకు సీబీఐకి అనుమతి ఇచ్చామన్నారు. వక్ఫ్ బిల్లుకు తెలంగాణ ప్రభుత్వం వ్యతిరేకమని ఆయన తెలిపారు. 111జీవో గత ప్రభుత్వం ఎత్తివేయ లేదు. ఆ జీవో అలానే ఉంది. ఆ జీవో రద్దు చేయాలంటే సుప్రీంకోర్టు, ఎన్జీటిల అనుమతి ఉండాలన్నారు సీఎం రేవంత్ రెడ్డి. సుంకిశాలపై విచారణ జరుగుతుందని, 16 నెలలు జైల్లో ఉన్న సోసిడియా, ఇంకా జైల్లో ఉన్న అరవింద్ కేజ్రీవాల్ కు రాని బెయిల్ ఐదు నెలలు జైల్లో ఉన్న కవితకు బెయిల్ ఎలా వచ్చింది? అని ఆయన అన్నారు. అంతేకాకుండా..'ఎంపి ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓట్లు బీజేపీకి బదలాయింపు చేశారు. అందుకే గజ్వేల్, సిద్దిపేట, సిరిసిల్లలో బీఆర్ఎస్ కు ఓట్లు తగ్గాయి. కవిత బెయిల్ కోసం బీఆర్ఎస్ ఎంపి సీట్లను త్యాగం చేసింది. బీఆర్ఎస్ కు ఒకరమైన న్యాయ మిగతా వారికి మరొకరమైన న్యాయం జరుగుతుంది. కేసీఆర్ నాలుగు విడతల్లో 23లక్షల 61 వేల 899 మంది ఖాతాల్లో 13వేల 329 కోట్ల రుణమాఫీ చేశారు. ఒక్క నెలలో 22 లక్షల 37 వేల 848 ఖాతాల్లో 17వేల 933 కోట్ల రుణమాఫీ చేశాం. రెండు లక్షల లోపు రుణాలు తీసుకున్న రైతులకు రుణమాఫీ చేశాం. రెండు లక్షలకు పైన రుణాలు తీసుకున్న రైతులు కూడా ఆపైన డబ్బులు బ్యాంకుల్లో కడితే వారికి కూడా రుణమాఫీ అవుతుంది. ఎవరెవరికి రుణమాఫీ కాలేదో కేటీఆర్, హరీష్ లు గ్రామగ్రామాన తిరిగి వివరాలు సేకరించి.. కలెక్టర్లకు ఇవ్వాలి. ఆగస్టు 31కి కొత్త బిసి కమిషన్ ఏర్పాటు చేస్తాం. విభజన సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కరించుకుంటున్నాం. విభజన సమస్యల పరిష్కారం కోసం అధికారుల కమిటీ ఏర్పాటు చేసాం. త్వరలో ఆ కమిటీ సమావేశం అవుతుంది. పదేళ్లు బీఆర్ఎస్ కు తెలంగాణ తల్లి పై సోయి లేదు. సచివాలయం నిర్మించినప్పుడే తెలంగాణ తల్లి విగ్రహం ఎందుకు పెట్టలేదు? తెలంగాణ ప్రతిరూపం, దర్పం ఉట్టిపడే విధంగా తెలంగాణ తల్లి విగ్రహం ఉంటుంది. వాళ్లా మాకు నీతులు చెప్పేది.?. మల్లారెడ్డి, పల్ల, మర్రి రాజశేఖర్ రెడ్డి, ఎంఐఎం, కాంగ్రెస్ నేతలు ఎవరైనా హైడ్రాకు సమానమే. అక్రమ నిర్మాణాలు చేసిన వారిని బీఆర్ఎస్ సస్పెండ్ చేయాలి. అక్రమ నిర్మాణాలపై అవసరమైతే ప్రజా కోర్ట్ పెడదాం. బీఆర్ఎస్ కు నిజాన్ని నిరూపించుకునేందుకు మంచి అవకాశం. అక్రమ నిర్మాణాలు ఉంటే నా ఫ్యామిలీ దైనా నేనే కులగొట్టిస్తా. నేను జన్వాడ బయట పెట్టినట్లు కేటీఆర్ ఆధారాలతో రావాలి' అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

## 12 కొత్త స్మార్ట్ సిటీలు,10 లక్షల మందికి ఉద్యోగాలు..

### కేబినెట్ నిర్ణయం..



న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా కొత్తగా 12 స్మార్ట్ సిటీలను ఏర్పాటు చేయనున్నట్లు కేంద్ర కేబినెట్ నిర్ణయం తీసుకున్నట్లు కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. వీటి ద్వారా 10 లక్షల మందికి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. కేబినెట్ సమావేశం తర్వాత మాట్లాడిన ఆయన.. "నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ కింద 12 పారిశ్రామిక స్మార్ట్ సిటీలకు క్యాబినెట్ ఈ రోజు ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్ట్ కోసం ప్రభుత్వం రూ. 28,602 కోట్లు పెట్టుబడి పెడుతుంది." అని చెప్పారు. దేశంలోని 10 రాష్ట్రాల్లో ఈ 12 పారిశ్రామిక స్మార్ట్ సిటీలని నిర్మించే బృహత్తర కార్యక్రమానికి కేంద్ర కేబినెట్ పచ్చ జెండా ఊపింది. తయారీ రంగాన్ని మరింత ప్రోత్సహించేందుకు కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది. ప్రధాని నరేంద్రమోడీ అధ్యక్షతన జరిగిన కేబినెట్ మీటింగ్‌లో ఈ స్మార్ట్ సిటీల ద్వారా ప్రత్యక్షంగా 10 లక్షల మందికి, పరోక్షంగా 30 లక్షల మందికి ఉద్యోగాలను సృష్టిస్తుంది. 1.52 లక్షల కోట్ల పెట్టుబడి సామర్థ్యం ఉంది. ప్రపంచస్థాయి గ్రీన్ ఫీల్డ్ పారిశ్రామిక స్మార్ట్ సిటీలను 'ప్లగ్-ఎన్-ప్లే' మరియు 'వాక్-టు-వర్క్' కాన్సెప్ట్‌లతో నిర్మించనున్నట్లు ప్రభుత్వం ఒక ప్రకటనలో తెలిపింది. అమృత్‌సర్-కోల్‌కతా, ఢిల్లీ-ముంబై, వైజాగ్-చెన్నై, హైదరాబాద్-బెంగళూరు, హైదరాబాద్-నాగ్‌పూర్, చెన్నై-బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్‌లతో సహా ఆరు పారిశ్రామిక కారిడార్లలో ఈ ప్రాజెక్టులను అమలు చేయనున్నట్లు కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ బుధవారం ప్రకటించారు. ఈ పారిశ్రామిక ప్రాంతాలు ఉత్తరాఖండ్‌లోని ఖుర్పియా, పంజాబ్‌లోని రాజ్‌పురా-పాటియాలా, మహారాష్ట్రలోని డిఘి, కేరళలోని పాలక్కాడ్, యూపీలోని ఆగ్రా మరియు ప్రయాగ్‌రాజ్, బీహార్‌లోని గయా, తెలంగాణలోని జహీరాబాద్, ఏపీలోని ఓర్వకల్ మరియు కొప్పర్తి, రాజస్థాన్‌లోని జోధ్‌పూర్-పాలిలో ఉంటాయని ప్రభుత్వం ఒక ప్రకటనలో తెలిపింది. దీంతో పాటు 6,456 కోట్ల అంచనా వ్యయంతో మొత్తం 296 కిలోమీటర్ల పొడవున్న మూడు ప్రధాన రైల్వే మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు క్యాబినెట్ ఆమోదించింది. ఈ ప్రాజెక్టులు రైలు కనెక్టివిటీని గణనీయంగా మెరుగుపరుచనున్నాయి. ప్రాంతీయ అభివృద్ధికి, ప్రత్యేకించి ఒడిశాలోని నువాపాడా మరియు జార?ండ్‌లోని తూర్పు సింగ్‌భూమ్ వంటి జిల్లాలల్లో అభివృద్ధికి దోహదపడుతాయి. 2020లో రూ.1 లక్ష కోట్ల బడ్జెట్‌తో ప్రారంభించిన అగ్రి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్‌ను విస్తరించనున్నట్లు క్యాబినెట్ ప్రకటించింది. దీని ద్వారా ప్యాక్ హౌస్‌లు, కోల్డ్ స్టోరేజీ, రిఫ్రిజిరేటెడ్ వాహనాలు మరియు ప్రైమరీ ప్రాసెసింగ్ యూనిట్లు సదుపాయాలకు నిధులు అందనున్నాయి. ఈశాన్య రాష్ట్రాలలో 62 GW జలవిద్యుత్‌ను ఉత్పత్తి చేసే అవకాశం ఉన్న హైడ్రో-ఎలక్ట్రిక్ ప్రాజెక్టుల అభివృద్ధికి ప్రభుత్వం రూ.4,136 కోట్ల ఈక్విటీ మద్దతును ప్రకటించింది.


## మళ్లీ చెప్తున్నా రాసి పెట్టుకో.. విగ్రహాలను తొలగిస్తాం..



**హైదరాబాద్, :** మళ్ళీ చెప్తున్నాం, రాసి పెట్టుకో.. తెలంగాణకు అక్కరకురాని వాళ్ళ బొమ్మలను తొలగిస్తామని కేటీఆర్ ట్వీట్ వైరల్ గా మారింది. సోనియాగాంధీని దయ్యం, పిశాచి, బలిదేవత అన్న నువ్వా రాజీవ్ గాంధీమీద ప్రేమ ఒలకబోసేది అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. దొడ్డి దారిన పీసీసీ ప్రెసిడెంట్ అయ్యి.. ఇవాళ రాజీవ్ గాంధీ మీద నువ్వు ఒలకబోస్తున్న కపట ప్రేమ.. అసలురంగు అందరికీ తెలుసని కీలక వ్యఖ్యలు చేశారు. నీ ఆలోచనల్లో కుసంస్కారం నీ మాటలు అష్ట వికారం అంటూ మండిపడ్డారు. తెలంగాణ తల్లి కోసం నిర్ణయించిన స్థలంలో కాంగ్రెస్ నాయకుల విగ్రహాలేమిటని అడిగితే కారుకూతలు కూస్తావా? అని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమం గుండెల్లో గునపాలు దించిన.. నీ చేతులతో తెలంగాణ తల్లి విగ్రహం పెట్టినా అది అవమానమే అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. గాంధీ విగ్రహం గాడ్సే పెడితే ఎట్లుంటదో అట్లుంటది అని సంచలన వ్యాఖ్యలు చేశారు. మళ్ళీ చెప్తున్నాం, రాసి పెట్టుకో.. తెలంగాణకు అక్కరకురాని వాళ్ళ బొమ్మలను తొలగిస్తాం.. తెలంగాణ తల్లిని సమున్నతంగా ప్రతిష్టిస్తాం.. జై తెలంగాణ అంటూ కేటీఆర్ చేసిన ట్వీట్ ఇప్పుడు వైరల్ గా మారింది. రాష్ట్ర సచివాలయం ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపనకు భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు పాల్గొన్నారు. డిసెంబరు 9న తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రమాణ స్వీకారం చేసిన రోజే (డిసెంబర్ 9) తెలంగాణ తల్లి పండుగను నిర్వహించాలని సీఎం రేవంత్ రెడ్డి గతంలో నిర్ణయించిన సంగతి తెలిసిందే. తెలంగాణ తల్లి విగ్రహాన్ని నెలకొల్పేందుకు గత పాలకులకు చిత్తశుద్ధి లేదని బీఆర్ఎస్ నాయకులను విమర్శించారు. విగ్రహ ప్రతిష్ఠాపనను తెరవెనుక చేశారని మండిపడ్డారు. గత పాలకులు తెలంగాణ వారిదే అన్నట్లుగా వ్యవహరించారని రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

## అర్చకులకు గుడ్ న్యూస్..

## వేతనాలు రూ.10వేల నుంచి 15వేలకు పెంపు



**అమరావతి,:** రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ఆలయాల్లో పనిచేస్తున్న 1,683 మంది అర్చకుల వేతనాలను నెలకు రూ.10,000 నుంచి రూ.15,000కు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం నిర్ణయం తీసుకుంది. ఈ చర్యతో రాష్ట్ర ఖజానాపై ఏడాదికి రూ.10 కోట్ల అదనపు భారం పడనుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దేవాదాయ శాఖ మంత్రి ఆనం రాంనారాయణరెడ్డి, ఉన్నతాధికారులతో జరిపిన సమీక్షా సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ధూప దీప నైవేద్యం పథకం కింద చిన్న ఆలయాలకు అందించే ఆర్థిక సాయాన్ని రూ.5 వేల నుంచి రూ.10 వేలకు పెంచాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో రూ.32 కోట్ల అదనపు భారం పడనుంది. వేద విద్య చదివి నిరుద్యోగులైన యువతకు రూ.3,000 నెలసరి భృతి అందించేందుకు ఆమోదం లభించింది. నాయీ బ్రాహ్మణులకు కనీస నెలసరి వేతనం రూ. 25,000 కూడా నాయుడు ప్రకటించారు. ఆలయ ట్రస్టులకు మరో ఇద్దరు బోర్డు సభ్యులను చేర్చుకోవాలని నిర్ణయించారు. రూ.20 కోట్లు, అంతకంటే ఎక్కువ ఆదాయం ఉన్న ఆలయాల్లో ట్రస్టు బోర్డులో 15 మంది సభ్యులున్నారు. ఇప్పుడు ఆ సంఖ్యను 17కు పెంచుతామని.. ఎన్నికల ముందు ఎన్డీయే ఇచ్చిన హామీ మేరకు ట్రస్టు బోర్డులో బ్రాహ్మణ, నాయీ బ్రాహ్మణులు సభ్యులుగా ఉంటారని స్పష్టం చేశారు. ఆర్యవైశ్య కమ్యూనిటీ సంస్థల అభ్యర్థన మేరకు, వాసవీ కన్యకా పరమేశ్వరి ఆత్మారాపన చేసిన రోజును గుర్తించి, ప్రతి సంవత్సరం సంబంధిత కర్మలను నిర్వహించాలని ముఖ్యమంత్రి దేవాదాయ శాఖను ఆదేశించారు.

# కరి మింగిన వెలగపండే 'యూపీఎస్'

మసిపూసి మారేడుకాయ చేయడంలో మోడీకి మించిన వారు లేరని పదేండ్ల నుండి రుజువవుతూనే ఉంది. ఇందుకు మరో తాజా ఉదాహరణే సోమనాథన్ కమిటీ సిఫార్సు చేసిన యూనిఫైడ్ పెన్షన్ స్కీం(యూపీఎస్). చూడటానికి నున్నగా కనిపిస్తున్నా కరిమింగిన వెలగపండు చందమే ఈ స్కీమ్. ముప్పై ఏండ్లు వివిధ ప్రభుత్వ విభాగాల్లో సేవలందించి, పదవీ విరమణ తర్వాత వారి జీవితానికి, కుటుంబానికి ఓ భరోసానే పెన్షన్. ఈ పెన్షన్ పొందడం వారి హక్కే కానీ, భిక్ష కాదని సుప్రీంకోర్టు ఏనాడో తేల్చి చెప్పింది. అన్నీ ఇస్తామంటూనే ఉద్యోగి నుండి వాటా అడుగుతున్నారు. అందుకే ఈ ఏకీకృత పెన్షన్ పథకాన్ని కార్మిక సంఘాలు వ్యతిరేకిస్తున్నాయి. ఈ విధానంలోని అనేక అంశాల్లో అసలు స్పష్టతే లేదు. ఉద్యోగుల భాగస్వామ్య వాటా ఎందుకు? ఈ స్కీం భవిష్యత్తో మరిన్ని సమస్యలు సృష్టించడం ఖాయం. వాస్తవానికి 2004 ముందు వరకు ఓపీఎస్ (ఓల్డ్ పెన్షన్ స్కీం) అమల్లో ఉండేది. దీన్ని ట్రిబుల్ బెన్ఫిట్స్ సిస్టమ్ అనేవారు. అంటే కచ్చితమైన పెన్షన్, పీఎఫ్, గ్రాడ్యూటీ.. ఈ మూడూ పదవీ విరమణ పొందిన ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి వర్తించేవి. ఉద్యోగుల నుండి ఒక్క రూపాయి కూడా తీసుకునేవారు కాదు. అయితే ప్రపంచ బ్యాంకు ఆదేశాల మేరకు వాజ్పేయి నాయకత్వంలోని అప్పటి ఎన్డీయే ప్రభుత్వం జనవరి, 2004 నుంచి జాతీయ పెన్షన్ విధానం తీసుకొచ్చింది. ఈ విధానం తర్వాత సర్వీస్లో ఉన్నప్పుడే పెన్షన్ ఫండ్ కోసం ఉద్యోగి నుండి పది శాతం, యాజమాన్యం నుండి పది శాతం తీసుకొని షేర్మార్కెట్లో పెట్టడం మొదలుపెట్టారు. మార్కెట్ హెచ్చు తగ్గులను బట్టి ఉద్యోగి రిటైర్ అయినపుడు, చనిపోయినపుడు ఎంత అయితే అతని అకౌంట్లో ఉంటుందో అందులో అరవై శాతం చేతికిస్తారు. మిగిలింది మ్యూచ్వల్ ఫండ్స్ వలె కొనుక్కోవాలి. అయితే ఇందులో పెన్షన్ ఎంత వస్తుందో స్పష్టత ఉండదు. మార్కెట్ను బట్టి మారిపోతూ ఉంటుంది. 2004 తర్వాత ఉద్యోగాల్లో చేరిన వారందరికీ ఈ విధానం అమల్లో ఉంది. ఈ విధానానికి వ్యతిరేకంగా ఓపీఎస్ అమలు చేయాలని ఏండ్లుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు చేస్తున్న పోరాటానికి తలొగ్గి 2023, మార్చిలో బీజేపీ ప్రభుత్వం సోమనాథన్ కమిటీని నియమిం చింది. ఏడాది తర్వాత దీని సిఫారసుల మేరకు యూనిఫైడ్ పెన్షన్స్ స్కీంను 2024 ఆగస్టు 24న కేంద్ర క్యాబినెట్ ఆమోదిం చింది. దీని ప్రకారం పెన్షన్ కమ్యూటేషన్, కనీసం ఐదేండ్లకు ఓసారి పెన్షన్ సవరణ, టాక్స్ బెనిఫిట్స్, 70 ఏండ్ల పైబడిన వారికి అదనపు పెన్షన్ అంటూ అనేక అంశాలు వివరించారు. షేర్మార్కెట్పై ఆధారపడ కుండా ఫిక్స్డ్ కొంత పెన్షన్ కూడా ఇస్తామంటున్నారు. ఇవన్నీ వినడానికి పాత పెన్షన్ వలె పైకి కనబడుతున్నా ఉద్యోగి భాగస్వామ్యం మాత్రం అలాగే




కొనసాగుతుంది. అలాగే ఓపీఎస్ కింద ఇరవైయేండ్ల సర్వీసుంటే పూర్తి పెన్షన్ వచ్చేది. యూపీఎస్లో దాన్ని పాతికేండ్లు చేశారు. దీనివల్ల పెన్షన్కు అర్హత పొందే వారి సంఖ్య తగ్గిపోయే అవకాముంది. పైగా ఉద్యోగి సర్వీస్లో ఉన్నన్ని రోజులు పెన్షన్ ఫండ్ మొత్తం షేర్మార్కెట్లోనే పెడతారు. అంటే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశం షేర్ మార్కెట్కు నిధులు సమకూర్చటమే. ఈ పథ కంలో భాగంగా ప్రభుత్వం తన వాటాను మరో నాలుగున్నర శాతం పెంచింది. జూలై 31 నాటికి ఎన్పీఎస్ కింద ఉన్న 99,77,165 మంది ఉద్యోగులకు చెందిన రూ.10,53,850 కోట్ల పెన్షన్ నిధులను షేర్ మార్కెట్లో పెట్టుబడి పెట్టడానికే బీజేపీ ఈ నిర్ణయం తీసుకుందనేది స్పష్టం. ప్రభుత్వానికి ఉద్యోగుల బాగుకన్నా కార్పొరేట్ల అవసరాలే ముఖ్యమని దీన్ని బట్టి అర్థమవుతోంది. ఈ విధానంలో చెప్పిన పదవీ విరమణ సమయంలో చెల్లించే మొత్తం, అదనపు పెన్షన్, ఆరోగ్య కార్డులు, భవిష్యత్తులో సవరణలు, పన్ను ప్రయోజనలు వంటి అంశాలపై అసలు స్పష్టతే లేదు. త్వరలో జమ్మూకాశ్మీర్, హర్యానాల్లో ఎన్నికలు జరగనున్నాయి. ఆ తర్వాత కీలకమైన మహారాష్ట్ర, జార?ండ్, బీహార్లలో వరుసగా ఎన్నికలున్నాయి. ఎన్నికల్లో ప్రధాన అంశంగా పాత పెన్షన్ పునరుద్ధరణను కాంగ్రెస్ ఎంచుకున్నది. అందుకే బీజేపీ ఈ స్కీమును హడావిడిగా ఆమోదించింది. ఈ స్కీమును జాతీయ ట్రేడ్ యూనియన్లలో బిఎంఎస్ తప్ప మిగిలిన అన్ని సంఘాలు వ్యతిరేకిస్తున్నాయి. కేంద్రం యూపీఎస్ను తెరపైకి తెచ్చి ఉద్యోగులను తప్పుదోవ పట్టిస్తోందని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల సంస్థ 'ది నేషనల్ మూవ్మెంట్ ఫర్ ఓల్డ్ పెన్షన్ స్కీమ్' ఈ పాటికే ప్రకటించింది. ఏది ఏమైనా ఈ పెన్షన్ పథకం ఉద్యోగులను ఏమారుస్తోందనేది స్పష్టం. ఇలాంటి మసిపూసి మారేడుకాయ చేసే పనులకు కేంద్రం పూనుకోవడం మానాలి. ఉద్యోగులు మరోసారి మోసపోవడానికి సిద్ధంగా లేరు. అందుకే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు పాత పెన్షన్ విధానం కోసం తమ ఉద్యమాన్ని కొనసాగించేందుకు సిద్ధమవుతున్నారు.

# వర్గీకరణ సరే! ఉపకులాల మాటేమిటీ

మూడు దశాబ్దాల సుదీర్ఘ ఉద్యమాల తర్వాత వర్గీకరణకు అనుకూలంగా తీర్పునిచ్చిన సుప్రీంకోర్ట్ ఈ అంశాన్ని రాష్ట్రాల చేతిలో పెడుతూ తీర్పునిచ్చింది. అయితే, మాల మేధావుల భాగస్వామ్యం లేనిది ఈ అంశం తేలేది కాదు. అన్ని కులాలు సమాన అవకాశాలను సమానంగా పొందడానికి ఏర్పాటు చేసుకున్న మార్గమే ఈ రిజర్వేషన్స్. ఇది అంబేద్కర్ కోరుకున్నది. అందుకే ఈ తీర్పును మాలల మీద మాదిగలు సాధించిన విజయంగా భావించరాదు. నిజానికి, దళిత సమస్య చాలా సున్నితమైనది. ఇది రెండు పార్టీల కొట్లాట కాదు, దశాబ్దాలుగా జరుగుతున్న అసమానతల కొట్లాట. కనుక సమస్యని పరిష్కరించటానికి ఆవేశంగా నిర్ణయాలు తీసుకోకుండా ఒక కమిషన్ వేయాలి. రెండు కులాల మధ్య అధ్యయనం జరగాలి. ఆ కులాల మేధావులతో చర్చలు జరపాలి. మాలలలో వర్గీకరణ వల్ల తమకు అన్యాయం జరుగుతుందేమోనన్న అభద్రతా భావాన్ని తొలగించి వర్గీకరణ అమలు పరచాలి.

### అక్కడ వేరు ఇక్కడ వేరు..

వర్గీకరణ ఉద్యమం ఆంధ్రాలో మాలల అభివృద్ధితో మొదలైనది. అన్ని రంగాల్లో మాలలే ఆధిపత్యంలో ఉన్నారని తద్వారా వర్గీకరణ జరిగితే సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా అభివృద్ధి చెందుతామని ఇంతకాలం పోరాడింది మాదిగ దండోరా ఉద్యమం. అయితే వారు ఆంధ్ర మాలలతో పాటు తెలంగాణ మాలలను ఒకే విధమైన అభివృద్ధితో ముడిపెట్టి చూశారు. వాస్తవానికి తెలంగాణలో మాలలు మాదిగల కన్నా అభివృద్ధిలో ముందంజలో ఉన్నారనటానికి ఎలాంటి ఆధారాలు లేవు. మరి అలాంటప్పుడు దేనిని ప్రాతిపదిక తీసుకుంటారు? మాల, మాదిగల జనాభా, విద్య, ఉద్యోగ రంగాల్లో ఎవరి వాటా ఎంత అనే అంశాన్ని తెల్చకుండా.. వర్గీకరణ అమల్లోకి తెస్తే ఇప్పటివరకు అన్ని రకాలుగా రిజర్వేషన్ ఫలాలను అందుకున్నవారే మళ్లీ అందుకుంటారు. కనుక వర్గీకరణను మాల, మాదిగల్లో ఉన్న సంచార, అర్ధ సంచార కులాల (ఉపకులాలు) వారి నుండి అమలు పరచడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ఈ వర్గీకరణను కేవలం ఉద్యోగ రంగంలోనే కాదు ప్రభుత్వ పథకాలు, సబ్సిడీలు, బ్యాంకు రుణాలలో కూడా సమాన రేషియోలో పంచాలని చట్టం చేయాలి. దీనివల్ల ఆ కులాల్లో పెరిగిపోయిన అసమానతలు తగ్గి వర్గీకరణ అంశానికి న్యాయం జరుగుతుంది.

### ఆ ఉపకులాలు ప్రాచుర్యంలో లేవు..

ఈ నిచ్చన మెట్ల కుల వ్యవస్థలో మాల మాదిగలు ఇద్దరూ



అంటరానితనంతో బలి కాబడుతున్నారు. బాధాకరం ఏమంటే ఈ పైకులాల ద్వారా ఉప కులాలు వివక్షకు గురి అవుతున్నాయి. 75 ఏళ్ల స్వతంత్ర వ్యవస్థలో ఇప్పటికీ వారు ఎలాంటి ప్రయోజనాలనూ పొందలేదు. వీరికి రాజ్యాంగ పరమైన రక్షణలు లేవు. విద్య లేనందున రిజర్వేషన్ ఫలాలను అందుకోలేదు. వీరిలో అనేక కులాలు కనీసం ఆధార్ కార్డు నోచుకోని వారు ఉన్నారు. వీరు అభివృద్ధిలో అత్యంత వెనకబాటుతనంలో ఉన్నారు. అందుకే ఈ వర్గీకరణ సంస్కరణలు వీరి నుండే మొదలు పెట్టాలి. వర్గీకరణలోని ఎ, డీలో ఉన్న మాల మాదిగ ఉపకులాలు ప్రస్తుతానికి ప్రాచుర్యంలో లేవు. గత రెండు మూడు దశాబ్దాలుగా ఊళ్లను వదిలి పట్టణాలకు వలస వచ్చిన అనేక కులాలకు ఎలా మేలు జరుగుతుంది? ప్రధాన స్రవంతికి సంబంధంలేని కులాలైన డక్కలి, బేడా, బుడగ జంగం, చిందు, హెూలీయ దాసరి, రెల్లి, మాదిగ మాస్టిన్, కులాలు మాదిగ కేటగిరిలో ఉన్నాయి. విద్య ఉద్యోగ రంగాల్లో వీరి వాటా ఒక శాతం కూడా ఉండదు. కాబట్టి ఇప్పటి వరకు అన్ని రంగాల్లో ముందున్న మాదిగలతో ఈ కులాలను కలపడం వల్ల వీరికి నష్టం జరుగుతది. అంతేకాకుండా మాలల్లో కూడా అంతర్గతంగా ఉన్న సామాజిక వివక్ష వల్ల ఉపకులాల్లో ఉన్న మాల మాస్టిన్‌తో పాటు మరికొన్ని కులాలు ప్రభుత్వాల ద్వారా లబ్ధి పొందడం లేదు. అంతేకాదు ఈ జాతులు అంతరించిపోతున్నాయి. వీరికి న్యాయం జరగాలంటే వీరిని ప్రత్యేక సెక్షన్‌గా ప్రకటించి, ప్రత్యేకంగా బడ్జెట్ కేటాయించాలి.

### జనగణన జరగాలి..

ఈడబ్ల్యూఎస్ కోటాలో పది శాతం కూడా లేని వారు అంతకంటే ఎక్కువ రిజర్వేషన్స్ అందుకుంటున్నారు. ఈ వర్గీకరణలోనూ క్రిమిలేయర్ అమలు పరిస్తే రిజర్వేషన్స్‌కి ముప్పు తెచ్చే విధంగా మొన్నటి సుప్రీం తీర్పు ఉంది. ఒక రకంగా ప్రభుత్వాలే ఇలాంటి కుట్రలను కోర్ట్‌ల ద్వారా చేయిస్తున్నాయి. కాబట్టి ఇలాంటి పరిస్థితుల్లో కోర్టులు, ప్రభుత్వాలు చేస్తున్న కుట్రలపై సమిష్టి కృషితో పోరాడాలి. దళితుల ఉమ్మడి రిజర్వేషన్లను అనుభవించే విషయంలో అంతర్గతంగా అసమానతలు ఉన్నాయంటున్నారు. కానీ వాటికీ సంబంధించిన గణాంకాలు గత ఇరవై సంవత్సరాలుగా అందుబాటులో లేవు. మాదిగ దండోరా ఉద్యమం ప్రారంభమైనప్పుడు ఉన్న పరిస్థితులకి నేటికీ విద్య, ఉద్యోగ రంగాల్లో విధానపరమైన మార్పులు చాలా జరిగాయి. వర్గీకరణ జరగడం ఇప్పుడు అనివార్యమైంది కనుక ముందుగా మాల మాదిగల జనగణన జరగాలి. ప్రస్తుతం ఉన్న రిజర్వేషన్లతో ముడి పెట్టకుండా పెరిగిన జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ల శాతాన్ని పెంచి వర్గీకరణను అమలు చేయాలి. అప్పుడే మాల మాదిగలకు న్యాయం జరుగుతుంది.

# హైడ్రాను, మూణ్నాళ్ల ముచ్చటగా చేయెుద్దు!

ప్రభుత్వ ఆస్తుల, చెరువుల పరిరక్షణ ప్రభుత్వ ప్రథమ కర్తవ్యం అయినప్పటికీ.. రాజకీయ ఒత్తిళ్లకు సర్కార్ తలొగ్గిపోతూ వస్తుంటుంది. చెరువులు ఆక్రమణలకు గురికాకుండా చూడాలని, దీనిని ప్రభుత్వం బాధ్యతగా నిర్వర్తించాలని న్యాయస్థానాలు పదే పదే చెప్పినా.. ప్రభుత్వా లు పెడచెవిన పెడుతూ వచ్చాయి. వాటి సంరక్షణకు ప్రభుత్వ హయాంలో దాదాపు 20 ఏండ్ల కాలంలో చేసిన అతి గొప్ప పని, సాహసోపేత నిర్ణయం హైడ్రా ఏర్పాటు.

### ప్రకృతి చల్లగుంటేనే..

ప్రకృతి, పర్యావరణాన్ని ధ్వంసం చేస్తూ చెరువులను కబ్జా చేస్తూ విలాసవంతమైన ఫాంహౌజ్‌లను నిర్మిస్తున్నారు.. వ్యాపారాలకు, విలాసాలకు భవి ష్యత్ తరాల జీవనాన్ని ప్రశ్నార్థకంగా మారుస్తున్నారు. హైదరాబాదులో గంటసేపు వర్షం పడితే డ్రైనేజీ సరిగా లేక ఏదో ఒకచోట మరణవార్త తప్పని పరిస్థితి ఎదురైంది. అది మన భవిష్యత్తు తరానికి హెచ్చరిక. ప్రకృతిని నాశనం చేసే అక్రమార్కుల విలాసాలను కూల్చివేస్తే కొందరికి ఎందుకు మింగుడు పడడం లేదో అర్థం కావడం లేదు. ఏ అమాయక, పేద ప్రజలు చెరువులను కబ్జా చేసుకుని ఇళ్లు కట్టుకొని ఉంటున్నారో అంతు చిక్కని ప్రశ్న..? ఒకవేళ అలా బడా బాబుల మోసంతో చెరువు స్థలాల్లో పోగుచేసున్న కష్టార్జితంతో పేదలు కట్టుకున్న ఇంటిని హైడ్రా కూల్చి వేస్తే.. దాన్ని మోసం చేసిన ఆ కబ్జాకోరు నుంచి ముక్కు పిండి డబ్బులు వసూలు చేయించాలి. చెరువులను కాపాడటానికి ప్రభుత్వం ఇంత మంచి పని చేస్తే హర్షించాల్సింది పోయి లేనిపోని అవమానాలు చేయడం సరైన పద్ధతి కాదు.

### తప్పు ఎవరు చేసినా..

ఎంతో గొప్ప లక్ష్యంతో ఏర్పడిన హైడ్రా కేవలం ప్రతిపక్ష పార్టీల నాయకులపై బెదిరింపులకు వాడకుండా.. నిష్పక్షపాతంగా వచ్చిన



కంప్లైంట్ లకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలి. హైడ్రా తో రేవంత్ హిట్ అవుతాడా? లేదో పక్కకు పెడితే.. ఆయన చేసిన అతిపెద్ద సాహసం దీనిని ఏర్పరచడం. రైతు రుణమాఫీ కంటే ఎక్కువ పాపులారిటీ హైడ్రా ఏర్పాటుతో రేవంత్‌కు వచ్చింది. దీనిని ఐదేండ్లు కొనసాగించే బాధ్యత ఆయన మీదే ఉంది. ఆయనే చెప్పినట్టు కృష్ణుడు చెప్పిం దే తాను చేస్తున్నట్లయితే.. భగవంతుడు మన వాళ్లు తప్పు చేస్తే వదిలేయమని అసలే చెప్పడు.. ఈ విషయాన్ని రేవంత్ గుర్తుంచుకోవాలి. హైడ్రా అనేది కేవలం ఒక హైప్ క్రియేట్ కోసం కాకుండా ప్రకృతి సంరక్షణ బాధ్యతగా భావించాలి.. దానికి భగవంతుడు కూడా సహకరిస్తాడు.. అంతేకానీ రాజకీయ శక్తుల్లో హైడ్రా మూణ్నాళ్ల ముచ్చటగా మారకుండా చూడాలి. చెరువులపై, ప్రకృతిని నాశనం చేసే అక్రమార్కుల గుండెలో సింహస్వప్నమై వారి భారతం పట్టాలి.

### రాష్ట్రవ్యాప్తంగా విస్తరించాలి

హైడ్రా కేవలం హైదరాబాద్‌కే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించాలి. అదే మన భవిష్యత్ తరాలకు ఇచ్చే గొప్ప బహుమతి. కబ్జా కోరల్లో చిక్కుకున్న ప్రభుత్వ భూములను, నామరూపాలు లేకుండా కూరుకుపోయిన చెరువులను రక్షించాలి. హైడ్రాకు ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి, సిబ్బందిని నియమించాలి. పోలీస్ స్టేషన్‌తో పాటు న్యాయ నిపుణుల బృందాన్ని, రిటైర్డ్ ప్రభుత్వ అధికారులతో స్వచ్ఛంద బృందాన్ని ఏర్పాటు చేస్తే మరింత సమర్థవంతంగా పనిచేసే అవకాశం ఉంటుంది. వారికి ఫుల్ అథారిటీ పవర్స్‌ను ఇవ్వాలి. హైడ్రాలో సామాన్య ప్రజలను భాగస్వామ్యం చేసేందుకు గాను ఆ సంస్థకు టోల్ ఫ్రీ నెంబర్‌తో పాటు, హైడ్రాకు ఫిర్యాదు చేసే వారికి రివార్డ్ ప్రకటించాలి.

## 'ప్రధానమంత్రి జన్ ధన్ యోజన'కు పదేళ్లు..

# 53 కోట్ల ఖాతాల్లో రూ. 2లక్షల కోట్లు



న్యూఢిల్లీ: ప్రధాన్ మంత్రి జన్ ధన్ యోజన నేటితో పదేళ్లు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా దేశప్రజలకు ప్రధాని నరేంద్ర మోదీ అభినందనలు తెలిపారు. అలాగే ఈ పథకం కింద ఇప్పటివరకు తెరిచిన ఖాతాల సంఖ్యను సోషల్ మీడియాలో దేశప్రజలకు తెలియజేశారు. గత దశాబ్ద కాలంలో 53 కోట్లకు పైగా జన్ ధన్ ఖాతాలు ప్రారంభించామని, వాటిలో 2 లక్షల 31 వేల కోట్ల రూపాయలు జమ అయ్యాయని ప్రధాని చెప్పారు. ఈ రోజు మనం ఒక ప్రత్యేక సందర్భాన్ని జరుపుకుంటున్నాము - #10YearsOfJanDhan అని ప్రధాని మోదీ సోషల్ మీడియాలో రాశారు. ఈ పథకం విజయవంతం కావడానికి కృషి చేసిన లబ్ధిదారులందరికీ అభినందనలు తెలిపారు. జన్ ధన్ యోజన ప్రజలను ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు ఈ పథకం జాతికి అంకితం చేశారు. దీని ద్వారా కోట్లాది ప్రజలకు, ముఖ్యంగా మహిళలు, యువత, సమాజంలోని అట్టడుగు వర్గాలకు గౌరవం కలిగింది.

### ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక చేరిక

2014 ఆగస్టు 28న ప్రధాని నరేంద్ర మోదీ ఈ పథకాన్ని ప్రారంభించారు. ఈ పథకంలో చేరేందుకు గత పదేళ్లలో దేశవ్యాప్తంగా విపరీతమైన ఉత్సాహం కనిపించిందని ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలియజేసింది. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక చేరిక కార్యక్రమంగా మారింది. ఇది కనీస బ్యాలెన్స్ అవసరం లేని ఖాతా.

### పురుషుల కంటే మహిళలే ఎక్కువ

53 కోట్లకు పైగా ఖాతాల్లో 55.6 శాతం మహిళల ఖాతాలేనని ప్రభుత్వం వెల్లడించింది. అంటే ఈ ఖాతాలో చేరిన వారి సంఖ్య పురుషుల కంటే మహిళలే ఎక్కువ. పట్టణ ప్రాంతాలతో పోలిస్తే గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఖాతాదారుల సంఖ్య ఎక్కువగా ఉంది. 53 కోట్ల మందిలో 35 కోట్ల మంది గ్రామాలు, పట్టణాలకు చెందిన వారు.

## ఏపీ కేబినెట్ లో కీలక అంశాలకు ఆమోదం..

# జగన్ ఫోటోల తొలగింపు



**అమరావతి,:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన బుధవారం సచివాలయంలో జరిగిన ఏపీ కేబినెట్ సమావేశం ముగిసింది. ఈ సమావేశంలో మంత్రివర్గం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ సందర్భంగా కేబినెట్ తీసుకున్న నిర్ణయాలను సమావేశం అనంతరం మంత్రి పార్థసారథి మీడియాకు వివరించారు. పాస్ పుస్తకాలపై మాజీ సీఎం జగన్ ఫోటో తొలగింపుతో పాటు సాగునీటి సంఘాల ఎన్నికల నిర్వహణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అలాగే వివాదాల్లోని భూముల రిజిస్ట్రేషన్ నిలిపివేతకు ఆమోదం తెలిపింది. సీఎం పేషీ, సీఎంవో అధికారుల పేషిల్లో 71 పోస్టుల భర్తీకి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అలాగే మంత్రుల పేషీల భలోపేతం కోసం 96 పోస్టులకు ఆమోదం తెలిపింది. ఇక కొత్తగా ఏర్పాటు చేయబోయే రేషన్ దుకాణాల్లో ఈ పాస్ మిషన్ల కొనుగోలుకు 11.51 కోట్ల నిధుల విడుదలకు ఆమోదం తెలిపింది. అలాగే గత ముఖ్యమంత్రి జగన్ తీసుకువచ్చిన రివర్స్ టెండర్రింగ్ పాలసీకి స్వస్తి పలికింది. పాత పద్ధతిలోనే టెండరింగ్ కొనసాగేలా కేబినెట్ ఆమోదం తెలిపింది. అబ్కారీ శాఖ పునర్వ్యవస్థీకరణకు ఆమోదం తెలిపింది కేబినెట్. అలాగే పోలవరం ఎడమ కాలువ పనుల పునరుద్ధరణకు ఆమోదం తెలపడంతో పాటు.. ప్రస్తుతం పని చేస్తున్న గుత్తేదారు సంస్థనే కొనసాగించాలని నిర్ణయించింది. ఇక స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో రద్దుకు కేబినెట్ తీర్మానం తెలిపింది.

# మంత్రులతో సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు



**అమరావతి,:**బుధవారం ఏపీ మంత్రివర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో భాగంగా రాష్ట్రంలో కొందరు ఎమ్మెల్యేల పనితీరుపై మంత్రులతో కీలక వ్యాఖ్యలు చేశారు సీఎం చంద్రబాబు. ఇద్దరు ముగ్గురు ఎమ్మెల్యేల ప్రవర్తన సరిగా లేదని.. వీరి ప్రవర్తన కారణంగా ఇన్నాళ్లు నిర్మించుకున్న మంచి పేరు దెబ్బతింటుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కారణంగా మంత్రులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. జిల్లాల్లో ఎమ్మెల్యేలు, నాయకులను మంత్రులు గైడ్ చేయాలని సూచించారు. ఇకపై ఇలాంటివి జరగకుండా చూసుకోవలసిన బాధ్యత మంత్రులు, ఎమ్మెల్యేలదేనని అన్నారు చంద్రబాబు. రాష్ట్రంలో ఇసుక వ్యవహారాలకు దూరంగా ఉండాలని ఇప్పటికే ప్రతి కేబినెట్ భేటీలోనూ సీఎం చంద్రబాబు పదేపదే చెబుతున్నప్పటికీ.. వారు మారకపోవడంతో ఆ ఎమ్మెల్యేల వ్యవహార శైలిపై చంద్రబాబు ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. ఈ భేటీలో వారి గురించి చంద్రబాబు ప్రత్యేకంగా ప్రస్తావించినట్లు సమాచారం. అయితే ఆ ఎమ్మెల్యేలు ఎవరనేది మాత్రం వివరాలు వెల్లడి కాలేదు. అలాగే ప్రభుత్వంలో కీలకమైన సమాచారం బయటకు పోతుందని.. శ్వేత పత్రాల్లో సమాచారం, ఇతర కీలకమైన నిర్ణయాలు బయటకు పొక్కడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

# 'జన్‌ధన్'కు పదేళ్లు.. ప్రధాని మోదీ ప్రత్యేక పోస్టు



దిల్లీ: దేశ ప్రజల సమ్మిళిత ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ప్రధానమంత్రి జన్‌ధన్ యోజన' పథకానికి నేటితో పదేళ్లు పూర్తయింది. ప్రధాని నరేంద్ర మోదీ పాలనలో సమ్మిళిత అభివృద్ధికి తోడ్పేందుకు రూపొందించిన ఎన్నో ఆర్థిక పథకాల్లో ఇదీ ఒకటి. ఈ సందర్భంగా ప్రధాని 'ఎక్స్' (ట్విటర్) వేదికగా హర్షం వ్యక్తం చేశారు. ఈ పథకం విజయవంతం చేసిన లబ్ధిదారులకు అభినందనలు తెలిపారు. "సమ్మిళిత ఆర్థికాభివృద్ధిని పెంపొందించడంతో పాటు కోట్లాది మందికి.. ముఖ్యంగా మహిళలు, యువత, అణగారిన వర్గాలకు గౌరవాన్ని అందించడంలో ఈ పథకం అత్యంత ముఖ్యమైంది. ఇది దేశ ప్రజల గౌరవం, సాధికారత, దేశ ఆర్థిక వ్యవస్థను వృద్ధి బాటలో నడిపేందుకు ఎంతో ఉపయోగపడింది" అని ప్రత్యేక పోస్టులో ప్రధాని పేర్కొన్నారు. దేశంలో ప్రతి కుటుంబానికి కనీసం ఒక్క బ్యాంకు ఖాతా అయినా ఉండేటట్లు చూడటం జన్‌ధన్ పథకం ప్రధాన లక్ష్యం. "మీలో చాలా మంది ముఖ్యంగా యువత.. ఈ పథకం ఎందుకు అంత ముఖ్యమైందని ఆలోచిస్తారు..? ప్రస్తుత పరిస్థితుల్లో అన్నింటే ముఖ్యంగా ప్రతి ఒక్కరికి బ్యాంకు ఖాతా ఉండడం ఎంతో ముఖ్యం. ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి రాకముందు వరకు దాదాపు ఎన్నో సామాన్య కుటుంబాలకు బ్యాంకింగ్ సేవలు అందుబాటులో లేవు. దీని వల్ల సామాన్యుల సొత్తు చోరీ గురయ్యే అవకాశాలు ఎక్కువగా ఉండేవి. ఆర్థిక భద్రత లేకపోవడంతో ప్రజల ఆశలు కలలుగా మిగిలేవి" అని అన్నారు. "జన్‌ధన్ యోజన ప్రారంభించినప్పుడు.. దాని చుట్టూ ఉండే సమస్యలు, సందేహాలు నాకు ఇంకా గుర్తున్నాయి. ఇంత పెద్ద సంఖ్యలో ప్రజలను బ్యాంకింగ్ వ్యవస్థలోకి తీసుకురావడం సాధ్యమవుతుందా..? అనే ప్రశ్నలు ఎదురయ్యాయి. కానీ, ఈ ప్రయత్నం మంచి మార్పుకు దారి తీస్తుందని నమ్మాను. 53 కోట్ల మందికి పైగా ప్రజలు బ్యాంకు ఖాతాలను కలిగి ఉన్నారు. ఇది ఊహించని పరిణామం. ప్రస్తుతం ఈ ఖాతాల్లో డిపాజిట్ల బ్యాలెన్సు రూ. 2. 3 లక్షల కోట్లు. వీటిలో 65 శాతానికి పైగా గ్రామీణ, సెమీ అర్బన్ ప్రాంతాల వారు ఉండడం విశేషం. అంతేకాకుండా ఈ పథకం ద్వారా మహిళా సాధికారతను సాధించాం. దాదాపు 30 కోట్ల మందికి పైగా మహిళలను బ్యాంకింగ్ వ్యవస్థలోకి తీసుకురాగలిగాం" అని ప్రధాని పేర్కొన్నారు.

# ప్రజా పాలనలో ఆరోగ్య తెలంగాణ



తెలంగాణలో ప్రజా ఆరోగ్య భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేస్తోంది. ప్రతి పౌరుడికి వైద్యం అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. సర్కారు దవాఖానాలలో నాణ్యమైన, మెరుగైన వైద్య సేవలను అందించేందుకు కావాల్సిన చర్యలను చేపట్టింది. హైదరాబాద్‌ను వైద్య రాజధానిగా తీర్చిదిద్దుతుతుంది. దేశంలోనే తెలంగాణ అనేది మెడికల్ హబ్‌గా మారింది. దేశానికి ఆదర్శంగా తెలంగాణ వైద్యారోగ్య శాఖ నిలిచింది. వైద్యారోగ్య రంగంలో తెలంగాణ రాష్ట్రం సాధిస్తున్న ప్రగతి, ఇతర రాష్ట్రాలకు స్ఫూర్తిదాయకంగా మారింది. రాష్ట్రానికి ముఖ్యమం త్రిగా రేవంత్‌రెడ్డి బాధ్యతలు చేపట్టగానే రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచి ప్రజా ఆరోగ్య భద్రతపై ప్రభుత్వానికున్న చిత్తశుద్ధిని చాటుకున్నారు.

### అంతర్జాతీయ గుర్తింపు తెచ్చేందుకు..

అలాగే హెల్త్ ఎడ్యుకేషన్, మెడికల్ టూరిజంకు అంతర్జాతీయ గుర్తింపు తెచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోంది. ఇదే కాకుండా నాణ్యమైన వైద్య, విద్యను అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసింది. ఇప్పటి వరకు ప్రైవేటు వైద్య విద్య కళాశాలలు ఆరోగ్య విశ్వవిద్యాల యం పర్యవేక్షణలో ఉండేవి. కానీ ఇక నుంచి పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వమే పర్యవేక్షించనుంది. అలాగే ఇప్పటి వరకు ప్రైవేటు వైద్య, విద్య కళాశాలలు ఆరోగ్య విశ్వవిద్యాలయం పర్యవేక్షణలో ఉండేవి. కానీ ఇక నుంచి పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వమే పర్యవేక్షించనుంది. ఇప్పటికే ఇదే విషయాన్ని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ప్రకటించారు. వైద్య విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూలు చేయకుండా, స్టైఫండ్ విద్యార్థులకు సక్రమంగా అందే విధంగా కూడా ప్రభుత్వం చర్యలు చేపట్టింది.

### భారీ కేటాయింపులు..

పేదలకు సైతం ప్రైవేటు, కార్పొరేట్ ఆస్పత్రులలో ఉచిత వైద్యం అందించాలనే లక్ష్యంతో గతంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ ఆరోగ్యశ్రీ అనే గొప్ప పథకాన్ని అమల్లోకి తెచ్చింది. కానీ గత పాలకులు పెరిగిన వైద్య ఖర్చులకు అనుగుణంగా దీని పరిమితిని పెంచలేదు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలలో ఒకటైన రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచుతూ సీఎంగా రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన తొలి రోజుల్లోనే ఈ హామీని అమలు చేశారు. ప్రభుత్వ ఆస్పత్రులలో నర్సింగ్ సిబ్బందిని పెంచేందుకు 6,956 మంది స్టాఫ్ నర్సుల నియామకాలను చేపట్టారు. వైద్య రంగానికి బడ్జెట్‌లో పెద్దపీట వేశారు. ఏకంగా రూ.11,500 కోట్లు కేటాయించారు. దక్షిణ భారతదేశంలో ప్రజా వైద్యంపై చేస్తున్న ఖర్చులో ప్రభుత్వ వాటా ఎక్కువగా ఉన్న రాష్ట్రాలలో తెలంగాణ రెండో స్థానంలో ఉంది. వైద్యం కోసం చేసే ఖర్చులో ప్రజలపై తక్కువ భారం పడుతున్న రాష్ట్రాలలో దేశంలోనే తెలంగా ణ 3వ స్థానంలో ఉంది. ఇదే కాకుండా ప్రసూతి మరణాల రేటు తగ్గింపులో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే 3వ స్థానంలో నిలిచింది.

### వైద్య కళాశాలల స్థాపనలో రికార్డు

ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణలో మూడు వైద్య కళాశాలలు మాత్రమే ఉండేవి. ఇప్పుడు రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని ఎయిమ్స్‌లో 100, ఈఎస్ఐలో 125 చొప్పున ఎంబీబీఎస్ సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఇవి కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా 28 ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో 3,690 ఎంబీబీఎస్ సీట్లు ఉండగా, 28 ప్రైవేటు మెడికల్ కాలేజీలలో మరో 4,600 ఎంబీబీఎస్ సీట్లు అందుబాటులో ఉన్నాయి. ప్రభుత్వ మెడికల్ కళాశాలలో 1,320 పీజీ సీట్లు ఉండగా, సూపర్ స్పెషాలిటీ పీజీ మెడికల్ సీట్లు 179, ప్రైవేటు కాలేజీల్లో మరో 1,566 పీజీ సీట్లు ఉన్నాయి. రాష్ట్రంలో ప్రతి ఏటా 8,515 మెడికల్ గ్రాడ్యుడేట్స్, 6.880 మంది నర్సింగ్ గ్రాడ్యుయేట్స్‌తో పాటు 22,970 మంది పారా మెడికల్ కోర్సులను విజయవంతంగా పూర్తి చేస్తూ వైద్య సేవా రంగంలోకి వస్తున్నారు. ప్రతి మెడికల్ కళాశాలకు అనుబంధంగా 400 బెడ్ల ఆస్పత్రులు, స్పెషలిస్టు డాక్టర్లు అందు బాటులోకి వచ్చారు. ప్రజలకు కావాల్సిన వైద్య సేవలను మెరుగు పర్చేందుకు ప్రభుత్వం కావాల్సిన చర్యలను చేపట్టింది.

### సర్కారు దవాఖానాల్లో నాణ్యమైన సేవలు..

ఒకప్పుడు ప్రజావైద్యం అంటే ఎక్కడో దూరంగా ఉన్న సర్కార్ దవాఖానాకు పోవాల్సి వచ్చేది. ఇప్పుడు గ్రామాల్లో పల్లె దవాఖానాలు, పట్టణాల్లోని బస్తీలలో బస్తీ దవాఖానాలు అందుబాలోకి వచ్చాయి. అంటే రాష్ట్రంలో ఎక్కడ చూసినా నాణ్యమైన వైద్యాన్ని అందించే వైద్యులు ప్రజలకు అందుబాటులోకి వచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 3500 పల్లె, 500 బస్తీ దవాఖానాలు ప్రజలకు కావాల్సిన నాణ్యమైన వైద్య సేవలను అందిస్తున్నాయి. ఇవే కాకుండా ప్రైమరీ హెల్త్ సెంటర్లు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండేలా అప్‌గ్రేడ్ చేయడంతో అన్ని వేళలలో వైద్య సేవలు అందుతున్నాయి. ఇదే కాకుండా ప్రజలకు అవసరమైన వైద్య పరీక్షల కోసం ప్రభుత్వం డయాగ్నోస్టిక్స్ సెంటర్ల ద్వారా 57 రకాల పరీక్షలను ఉచితంగానే చేస్తోంది. డయాలసిస్ సెంటర్లను 102కు పెంచింది.

### ప్రమాదాలకు ప్రైవేట్ సేవలు..

రోడ్డు ప్రమాదాల్లో బాధితులకు అండగా నిలిచేందుకు కూడా ప్రభుత్వం మరో కొత్త పథకాన్ని తెచ్చే ఆలోచనలో ఉంది. రోడ్డు ప్రమాదం జరిగితే వైద్యం చేసేందుకు అందుబాటులో ఉన్న ప్రైవేటు ఆస్పత్రులు నిరాకరించడమే ఎక్కువగా జరుగుతుంది. ఎక్కడో దూరంగా ఉన్న ప్రభుత్వ ఆస్ప త్రులకు క్షతగాత్రులను తరలించడం లో జరిగే ఆలస్యంతో ఎంతో మంది ప్రాణాలను కోల్పోతున్నారు. సకాలంలో వైద్యం అంది స్తే ప్రాణాలు నిలిచే అవకాశాలు ఎక్కువ. అందుకే ఆ సమయాన్ని గోల్డెన్ అవర్స్ అని అంటాం. ఈ కీలక సమయంలో వైద్యం అందక ఎంతో మంది నిత్యం ప్రమాదాలలో మరణిస్తూనే ఉన్నారు. దీనిని నివారించే లక్ష్యంతో రూ.లక్ష వరకు ప్రైవేటు ఆస్పత్రులలోనే ఉచిత వైద్యం చేసే విధంగా ప్రభుత్వం సరికొత్త ఆలోచన చేస్తోంది. రాష్ట్రంలోని ప్రధాన రహదారు లపై ప్రతి 35కి.మీ.కు ఒక ట్రామా కేర్ సెంటర్లను ఏర్పాటు చేయనున్నారు. ఈ పథకం అమలైతే ఎంతో మంది ప్రాణాలను కాపాడొచ్చు.

# మాయరోగం... మరోసారి!




అవును... మళ్ళీ మరో మాయరోగం బయటకొచ్చింది. డెమోక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగోలో మంకీపాక్స్ (ఎంపాక్స్) తాజాగా విజృంభించింది. స్వీడన్ నుంచి పాకిస్తాన్ ఆక్రమిత కశ్మీర్ దాకా అనేక ప్రాంతాలకు విస్తరించింది. ఫలితంగా, ప్రపంచం మరోసారి ఉలిక్కిపడింది. దీన్ని ఆందోళన చెందా ల్సిన అంతర్జాతీయ ప్రజారోగ్య అత్యవసర పరిస్థితిగా రెండేళ్ళలోనే రెండోసారి ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) ప్రకటించాల్సొచ్చింది. భారత్ సైతం ఎయిర్‌పోర్ట్‌లు, ఆస్పత్రుల్ని అప్రమత్తం చేసి, కాంగో సహా మధ్య ఆఫ్రికా దేశాల నుంచి వస్తున్న ప్రయాణికుల ఆరోగ్యంపై కన్నేసింది. మాస్కుల ధారణ, చేతుల పరిశుభ్రత, గుంపుల్లో తిరగకపోవడం లాంటి ముందుజాగ్రత్తలే శ్రీరామ రక్ష అని మంకీపాక్స్ మరోసారి గుర్తుతెచ్చింది. తరచూ తలెత్తుతున్న ఈ వైరస్‌ల రీత్యా ఔషధ పరిశోధన, ఆరోగ్య వసతుల కల్పనపై మరింత పెట్టుబడి పెట్టాల్సిన ఆవశ్యకతను నొక్కిచెప్పింది. ప్రపంచంపై ఎంపాక్స్ పంజా విసరడం ఇప్పటికిది మూడోసారి. అసలు 15 నెలల పైచిలుకు క్రితం ఇది ఇక ఆందోళన చెందాల్సినది కాదని డబ్ల్యూహెచ్ఓ తేల్చింది. తీరా ఇటీవల కొద్ది వారాలుగా వైరస్ పునర్ విజృంభణతో ఆగస్ట్ 14న మరోసారి అత్యవసర పరిస్థితిని ప్రకటించాల్సి వచ్చింది. దీనికి కారణం లేకపోలేదు. 2023 సెప్టెంబర్ నుంచి కేసులు పెరుగుతున్నాయి. పైగా గతంలో 2022-23లో ప్రపంచాన్ని చుట్టుముట్టినప్పటితో పోలిస్తే, ఈసారి జన్యుపరంగా విభిన్నమైన వైరస్ (క్లాడ్ 1బి వేరియంట్) దీనికి కారణమవుతోంది. ఈ సాంక్రమిక వ్యాధి గతంలో ఒకరి నుంచి మరొకరికి లైంగిక సంపర్కం ద్వారానే వ్యాపించేది. కొత్త వేరియంట్ ఇప్పుడు రోగితో స్పర్శ, దగ్గరగా మాట్లాడడం, రోగి వాడిన దుస్తులు, దుప్పట్లు వాడడం ద్వారా కూడా వ్యాపిస్తున్నట్టు నిపుణుల మాట. మరణాల రేటూ మునుపటి కన్నా పెరిగింది. ఈ ఒక్క ఏడాదే 116కి పైగా దేశాల్లో 15,600కి పైగా కేసులు నమోదయ్యాయి. 500 పైచిలుకు మంది ప్రాణాలు కోల్పోయారు. ఆఫ్రికాలో నిరుటితో పోలిస్తే ఇప్పుడు మరణాలు 160 శాతం పెరిగాయి. ప్రపంచంలో దాదాపు 70 లక్షల మందికి పైగా మరణానికి కారణమైన కోవిడ్ లానే మంకీపాక్స్‌కూ జనం భయపడుతున్నది అందుకే! ఏడాది ట్క్రితం అత్యవసర పరిస్థితిని ఎత్తివేసినప్పుడే ఎంపాక్స్‌పై దీర్ఘకాలిక నిఘా, నియంత్రణ ప్రణాళికలు అవసరమని డబ్ల్యూహెచ్ఓ తెలిపింది. ఈ వ్యాధి సాంక్రమిక రోగ విజ్ఞానంపై ఇంకా పూర్తిగా అవగాహన లేదంటూ ప్రజారోగ్య నిపుణులు, వైరస్ శాస్త్రవేత్తలు సైతం హెచ్చరించారు. అయినా సరే ఈ రోగాన్ని కనిపెట్టే పరీక్షల్ని మెరుగుపరచడం, టీకాలు - యాంటీ వైరల్ మందులకు సంబంధించి క్లినికల్ పరీక్షలపై దృష్టి పెట్టడం, టీకాల తయారీని విస్తరించడం లాంటి చర్యలేవీ ఆచరణలో పెట్టలేదు. ఈ అంతర్జాతీయ నిర్లక్ష్యమే ఇప్పుడు శాపమైంది. ఇవాల్టికీ మంకీపాక్స్‌కు టీకాల సరఫరా పరిమితం. నియంత్రణకు కోటి డోసుల అవసరం ఉంటే, 2.1 లక్షల డోసులే తక్షణం అందుబాటులో ఉన్నాయట. డోసులు దానం చేస్తామని యూరోపియన్ యూనియన్, అమెరికాలు వాగ్దానం చేశాయి కానీ, వ్యాక్సిన్‌లపై ఇప్పటికీ కొన్ని అధికాదాయ దేశాల గుత్తాధిపత్యమే సాగుతోంది. అత్యవసరంలో ఉన్న అనేక దేశాలకు అది పెద్ద దెబ్బ. ఆఫ్రికాలో అవసరమున్నా యూరోపియన్ దేశాల్లోనే టీకాలను మోహరించడమే అందుకు ఉదాహరణ. కోవిడ్ కాలంలో లానే ఇప్పుడూ పేదదేశాలకు సాంకేతికత బదలాయింపు జరగట్లేదు. టీకాలకై పెనగులాట తప్పట్లేదు. మహమ్మా రుల కట్టడికి ఒక సమానత్వ ఒప్పందంపై ప్రపంచ దేశాలు విఫలమైతే దెబ్బతినేది ప్రజారోగ్యమే! మన దేశంలోనూ ఈ ఏడాది మంకీపాక్స్ కేసులు బయటపడ్డాయి. ప్రస్తుతం యాక్టివ్ కేసులేవీ లేవనీ, మన దగ్గర ఇది పెద్దయెత్తున రాకపోవచ్చనీ అంచనా. అయినా అప్రమత్తత తప్పదు. కేంద్రం ఇప్పటికే ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం జరిపి, చర్యలు ప్రారంభించింది. రోగ నిర్ధారణ వసతు లతో పాటు, ఆరోగ్య బృందాల్లో అవగాహన పెంచే ప్రయత్నం చేస్తోంది. అక్కడితో ఆగకుండా ప్రజల్లో చైతన్యం కల్పించాలి. రాష్ట్రాలతో అన్ని రకాల కీలక సమాచారాన్ని పంచుకోవాలి. నిజానికి, ఇలాంటి వైరస్‌ల విజృంభణ వేళ వ్యవహరించాల్సిన తీరుపై కోవిడ్ విలువైన పాఠాలే నేర్పింది. ఇన్‌ఫెక్షన్ నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలి. అలాగే, కేసుల వివరాలను సమగ్రంగా నమోదు చేయాలి. ప్రాథమిక అంశాలే అనిపించినా, ఇవే అతి ముఖ్యం. కోవిడ్‌లో లాగా కాక ఈసారైనా రోగ నిర్ధారణ కిట్లు, టీకాలు వర్ధమాన దేశాలకు సక్రమంగా చేరితేనే ఉపయోగం. సరిహద్దులు దాటి సులభంగా విస్తరించే ఇలాంటి మాయదారి రోగాలను కట్టడి చేయాలంటే అన్నిచోట్లా సమస్థాయిలో ప్రయత్నాలు జరగడం కీలకం. వ్యాధి సోకిన, సోకే అవకాశం ఉన్న వర్గాలన్నిటికీ టీకాలు అందుబాటులో ఉంచి, సంరక్షణ చేపట్టేలా ఆర్థిక, విధానపరమైన అండదండలు కావాలి. సత్వర, కీలక చర్యలు చేపట్టడమే ముఖ్యమనేది కోవిడ్ నేర్పింది. అందులోనూ ఇలాంటి మాయరోగాలకు ముకుతాడు వేయాలంటే, తొలి 100 రోజుల్లోని ఆచరణే అతి ముఖ్యం. ఎప్పటికప్పుడు స్వరూప స్వభావాల్ని మార్చుకుంటున్న ఎంపాక్స్ ఆఫ్రికా సమస్య, కేసులు బయట పడ్డ కొన్ని దేశాల తలనొప్పి అనుకుంటే పొరపాటు. ఇది ప్రపంచానికే ముప్పు అని ముందు గుర్తించాలి. 'ఇది మరో కరోనా కాదు' అంటూ డబ్ల్యూహెచ్ఓ అంటున్నా, వైరస్ విజృంభణ ధోరణులు భయపెడుతున్నాయి. టీకాలు, చికిత్సలు లేకుండా ఆఫ్రికా దేశాలను వాటి ఖర్మానికి వదిలేయడం దుస్సహం. ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలూ సమన్వయంతో కట్టడికి కృషి చేయాలి. అత్యవసర ఆరోగ్య పరిస్థితి అని ప్రకటించడంలోని అసలు ఉద్దేశం అదే! జంతుజాల వైరస్‌లు పదే పదే ఎందుకు తలెత్తుతున్నాయో దృష్టి పెట్టాల్సి ఉంది. విస్మరిస్తే మనకే కష్టం, నష్టం. పారాహుషార్!

# బీసీ యువతరమా, కదలిరమ్ము!




పంచాయతీ నుంచి పార్లమెంటు దాకా బీసీల రిజర్వేషన్ల సాధన, కులగణన కోసం ఉద్యమించే సమయం ఆసన్నమైంది. ఈ చారిత్రక సందర్భంలో బీసీ విద్యార్థి యువత చారిత్రక పాత్రను పోషించే సమయం వచ్చింది. తెలుగు నేల మీద ఎగిసిన ఎన్నెన్నో ఉద్యమాలకు, విప్లవాలకు ప్రాణాలిచ్చి ప్రాణం పోసిన బీసీ యువకుల వారసత్వం చరిత్ర పుటల్లో నిక్షిప్తంగానే ఉంది. మారోజు వీరన్న శంఖం ఊది మొదలుపెట్టిన బీసీ అస్తిత్వ పోరాటాలన్నీ ఇపుడు తిరిగి మొలకెత్తవలసిన సమయం వచ్చింది. రైల్వేస్టేషన్లలో చేతిపనులు చేసి చదువుకుని దేశ రాజకీయ చిత్రపటంలో పాలక రంగంలో రెండవ స్థానానికి ఎదిగిన శివశంకర్ తన ఆత్మకథలో 'అదొక్కటే ముగింపు' అన్న సారాంశాన్ని బీసీ యువతరం తమ మెదళ్ళకెక్కించుకోవాలి. మహాత్మ జ్యోతిబా ఫూలే బహుజనుల కోసం చేసిన పోరాటాలను, తమిళనాడులో రామస్వామి పెరియార్ నేతృత్వంలో కదిలిన ద్రవిడ కజగంల చరిత్రను గుర్తు తెచ్చుకోవాలి. న్యాయ శాఖమంత్రిగా అంబేడ్కర్ రాజీనామా చేసి పార్లమెంట్ మెట్ల మీద కండ్ల నీళ్ళు ఎందుకు పెట్టుకున్నాడో ప్రతి బీసీ యువతరం ఊరూరా తిరిగి చాటింపు వేసి చెప్పాలి. రాం మనోహర్ లోహియా, సోషలిస్టు ఉద్యమాల నుంచి యూపీ, బిహార్‌లలో ఏ విధంగా బీసీలు ముఖ్యమంత్రులయ్యారో, విశ్వవిద్యాలయాల ప్రాంగణాల నుంచి పల్లె రచ్చబండల దాకా చర్చల కుంపట్లు రాజేసి చెప్పే బాధ్యతను యువతరం భుజస్కంధాలపై వేసుకోవాలి. మండల్ కమిషన్ పుట్టుకకు జరిగిన ఉద్యమ నేపథ్యాలను, ఆ కమిషన్‌ను అమలు జరపాలని పార్లమెంటు ముందు రెండు వారాలు దీక్ష చేసిన కన్షీరాం, దేశవ్యాప్తంగా ఎగిసిన ఉద్యమాలను, అన్ని పార్టీలలో అగ్రవర్ణ నాయకత్వాలు పన్నిన కుట్ర రాజకీయాలను బీసీ యువతరం విప్పి చెప్పాలి. బీసీ ఉద్యమాలు చేపట్టి తమిళనాడు రాష్ట్రం సాధించుకున్న హక్కుల్ని చాటి చెప్పాలి. తమిళ బీసీ అస్తిత్వ స్ఫూర్తి నేటి ఉద్యమానికి ఎంత అవసరమో బీసీ యువతరమే విశ్లేషించి వాడవాడలా చాటి చెప్పాలి. బీసీ విద్యార్థి యువత తమ చదువులు తాము చదువుకుంటూ, ఉద్యోగాల కోసం పోటీ పరీక్షల్లో పోటీ పడుతూనే, తమ జాతుల కులాల హక్కుల కోసం సమాంతర పోరాటం చేయక తప్పదు. బీసీల హక్కుల సాధన అన్నదాన్ని నిరంతర ఉద్యమంగా ముందుకు తీసుకుపోవాలి. పల్లె నుంచి పట్నం దాకా పట్నాల నుంచి మహానగరాల దాకా ఎక్కడి వాళ్ళు అక్కడనే ఉండి, తమ రోజువారి పనులు కొనసాగిస్తూనే, స్థానిక సంస్థల నుంచి పార్లమెంటు దాకా రిజర్వేషన్ల సాధన, కులగణనపై సమాంతర బీసీ ఉద్యమాన్ని నిర్మించేందుకు యువతరం కీలక భూమికై నిలవాలి. రాజ్యాంగంలోని 16(4), 15(4), 243, 340 ఆర్టికల్స్‌ను క్షుణ్ణంగా అధ్యయం చేసి, వాటిని ప్రతి ఒక్కరికి అర్థమయ్యేలా చెప్పి, రెండు కోట్ల మంది బీసీలను ఒక్కతాటిపైకి తెచ్చే పని చేయాలి. బీసీ యువత విద్యార్థులు నిర్మించబోయే ఉద్యమానికి తెలంగాణ రాష్ట్రంలోని 1 లక్ష మంది బీసీ ఉపాధ్యాయులు, వేలాది మంది బీసీ లెక్చరర్లు, ప్రొఫెసర్లు భావజాల ఆయుధాలను అందిస్తారు. "మేమెంతో మాకంత" అన్న నినాదం సమాజాన్ని ముక్కలు చేసే ఉద్యమం కాదని, అది రాష్ట్రాన్ని దేశాన్ని అభివృద్ధి చేసే ఉద్యమమని వాడవాడలా చాటి చెప్పాలి. పాలించే లక్షణాలు బీసీలకు లేవా? అన్న ప్రశ్న ప్రతి బీసీ ఇంటి గడప దగ్గర లేవాలి. బీసీలకు దక్కాల్సిన అధికారిక వాటాల్ని ఎవరు తన్నుకుపోతున్నారో పూసగుచ్చినట్లు చెప్పాలి. "పంచాయతి నుంచి పార్లమెంటు దాకా బీసీలకు సమవాటాకై పోరు" అన్న ఏకవాక్య నినాద ఉద్యమం ప్రతి బీసీ స్వప్నం కావాలి. సామాజిక న్యాయం కోసం బీసీ యువత గొంతును విప్పి ప్రళయగర్జనలు చేయాలి. బీసీ యువత "మరో బీసీ ప్రపంచం కోసం" నడుంకట్టి ముందుకు సాగాలి. బీసీ ఉద్యమాన్ని సిద్ధాంతీకరించడానికి బీసీ మేధావులు, విద్యావంతులతో లోతుగా అధ్యయనాన్ని చేయించే కార్యక్రమాన్ని చేపట్టాలి. ఉద్యమ భావజాల వ్యాప్తికి బీసీ నవతరం, యువతరం పూనుకోవాలి. పంచాయతీ నుంచి పార్లమెంటుదాకా బీసీల సమవాటా కోసం జరుగుతున్న ఉద్యమానికి బీసీ యువతరం కదిలిరావాలి. మీకోసం... మీ బీసీ ప్రపంచం ఎదురుచూస్తోంది.